ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 643 ఉదయం 12237 ** Telephone : 4343

చందా రేట్లు

	పోస్టు ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

"దొరలలో దొంగ"

లండన్, అక్టోబర్ 5—ఇక్కడ ఒక కోర్టులో విచారణ జరుగుతున్న ఒక కేసులో బెర్నార్డ్ మెక్‌గర్క్ అనే అతడు జూరీ సభ్యుడు. కాని, అదే భవనంలోవున్న మరొక కోర్టులో మోసంచేసి ధనం సంపాదించినందుకు అతనిపై అరెస్టు వారెంటు వుంది. జూరీ సభ్యులు భోజనానికి లేవగానే మెక్‌గర్క్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

సంపుటి 8 :: సంచిక 96 | విజయవాడ, అక్టోబర్ 6, 1967 శుక్రవారం | 6 పేజీలు :: 12 పైసలు

ధాన్యం ధరల నిర్ణయంపై రాష్ట్రమంత్రుల మధ్య విభేదాలు

ఒక మంత్రి చెప్పిన గట్టి అభ్యంతరం కారణంగా అదిపరలో క్యాబినెట్ ఆమోదించిన ప్రొక్యూర్‌మెంటు ధరల ప్రకటన నిలుపుదల

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 5— పక్షంరోజులలో మార్కెట్టుకు రానున్న కొత్త ధాన్యం పంటకు సంబంధించి ప్రొక్యూర్‌మెంట్ ధరలను రాష్ట్రప్రభుత్వం నిర్ణయించినప్పటికి ఈ విషయమై మంత్రుల మధ్య అభిప్రాయ భేదాలు అలజడి తెస్తున్న దృష్ట్యా అధికార ప్రకటన వెలువడడం ఆలస్యమైనట్టు తెలుస్తున్నది.

గతవారం రాష్ట్ర శాసనమండలిలో సివిల్ సప్లయిస్ మంత్రి శ్రీ వి. బి. రాజు ప్రొక్యూర్‌మెంటుకు సంబంధించి రైతులకు గిట్టుబాటు అయ్యే విధంగా ఒకటి రెండు రోజులలో ధరలను ప్రకటించనున్నట్టు తెలియజేసిన విషయాన్ని ఈ సందర్భంలో గుర్తుకు తెచ్చుకోవడం జరిగింది.

తరువాత ధరలకు సంబంధించి కాబినెట్ ఒక నిర్ణయం తీసుకుంది. సివిల్ సప్లయిస్ మంత్రి ధరలను ప్రకటించడానికి వీలున్న ఒక వ్యతికాగోస్థితి ఏర్పాటుచేశారు కాని తరువాత దానిని రద్దుచేయడం జరిగింది.

ధరలను ప్రకటించడంలో ఎందుకు జాప్యం జరిగింది అని విలేకరులు ప్రశ్నించగా అవిశ్వసనీయమైన సమాచారాన్నిబట్టి ఒక సీనియర్ మంత్రి కొన్నిరకాల ధాన్యానికి ఇంకా ఎక్కువ ధర ఉండాలని పట్టుబట్టడమే అందుకు కారణమని తెలుస్తున్నది. మామూలుగా ధాన్యం ఉత్పత్తిదారుల ప్రతినిధి అని ఈ మంత్రి ప్రఖ్యాతిచెందారు. అయితే, ధర పెంచడానికి శాంతం అనుమతి వుండాలని తెలుస్తున్నది. ఇందువల్లనే విన్న ఏర్పాటుచేసిన వ్యతికాగోస్థితి సివిల్ సప్లయిస్ మంత్రి రద్దుచేసినట్టు తెలుస్తున్నది.

ఢిల్లీలో జరుగనున్న రాష్ట్ర సివిల్ సప్లయిస్ మంత్రుల సమావేశంలో పాల్గొనడానికి శ్రీ వి. బి. రాజు విన్న పాయంత్రం ఢిల్లీ వెళ్ళారు.

తన మంత్రివర్గ సహచరుడు కోరిన మేరకు కొన్నిరకాల ధాన్యానికి ఎక్కువ ధరను నిర్ణయించవలసిన అవసరాన్ని గురించి అయిన ఈ సందర్భంలో కేంద్రంతో చర్చించ లేదని తెలుస్తున్నది.

హైదరాబాద్ మునిసిపల్ కాంగ్రెసు పార్టీ

నాయకునిగా శ్రీ ఎన్. లక్ష్మీనారాయణ ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 5— మునిసిపల్ కాంగ్రెసుపార్టీ నాయకునిగా శ్రీ ఎన్. లక్ష్మీనారాయణ విన్న పాయంతం ఇక్కడ జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎన్నికయ్యారు.

ఎదినుంచి పైదాలనున్న పార్టీ నాయకుడు శ్రీ వి. ఎమ్. రాజ్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

మొత్తం 55 మంది కార్పొరేటర్లలో 42 మంది హాజరయ్యారు.

ఈ క్రింది కార్యవర్గాన్ని కూడా ఎన్నిక చేశారు. కొడుపు వీరాస్వామి (ఉపనాయకుడు) ఎమ్. ఎ. షుక్రుల్లా (కార్యదర్శి), పి. వెంకయ్య (సంయుక్త కార్యదర్శి), మైథిం రామచంద్రయ్య (కోశాధికారి).

1968 నాటికి ఇండోనేషియా ద్రవ్యోల్బణాన్ని పరిష్కరిస్తామని ఆ దేశపు విదేశాంగ మంత్రి ప్రకటించినట్టు న్యూయార్క్ వార్త.

పాన్ హౌసేలో ధర్మతేజ కోసం అన్వేషణ

కోస్టరికన్ అధికారుల చర్య

సాన్ హోసే కోస్టరికా అక్టోబర్ 5— డాక్టర్ ధర్మతేజ కోసం కోస్టరికన్ అధికారులు విన్న గాలించారు.

ఆగస్టు నెలాఖరులో డాక్టర్ ధర్మతేజ, ఆయన పతీమణి ఇక్కడకు వచ్చారని, వినోద పర్యటనకు వారు వచ్చినట్టు పత్రికా విలేకరులకు వెల్లడించారు.

డాక్టర్ ధర్మతేజ పాస్‌పోర్టు రద్దు కావడంతో ఆయనకోసం అధికారులు హోటళ్లలో మెరవడానికి వెళ్ళారు. అప్పటికి ఆయన హోటల్‌నుంచి వెళ్ళిపోయారు. ఎక్కడకు వెళ్ళినది హోటల్‌లో ఆయన తెలియజేయలేదు.



ఢిల్లీలో గాంధి జయంతినాడు రాజఘాట్‌లో జరిగిన సామూహిక ప్రార్థనలో పాల్గొన్న రాష్ట్రపతి జాకిర్ హుసేన్, ఉపరాష్ట్రపతి వి. వి. గిరి

లోకంతీరు

"ఏ దైనా మంచినమస్యను తీసుకుని నాలుగురోజులు నిరాహార దీక్ష చెయ్యండి. ఆజీర్తి దానంతట అదే తగ్గిపోతుంది".

శ్రీ ఎం. జె. దేశాయి మృతి

విదేశ వ్యవహారాల శాఖ మాజీ కార్యదర్శి

న్యూఢిల్లీ, అక్టోబర్ 5— భారత విదేశ వ్యవహారాల శాఖ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయి గత రాత్రి బెర్న్‌లో దివంగతులైనారు.

కొన్ని నెలలనుంచి యూరప్‌లో వుంటున్న శ్రీ దేశాయి జబ్బుపడగా అయిదువారాల క్రితం బెర్న్‌లో ఆస్పత్రిలో చేర్చబడినారు.

ప్రధాన కార్యదర్శిగా రిటైరైన తర్వాత హార్వర్డ్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ వ్యవహారాల శాఖకు ప్రొఫెసరుగా పని చేయుటకు అంగీకరించారు. సెప్టెంబర్‌లో హార్వర్డ్‌కు రావలసి వుండగా జబ్బుపడి ఆస్పత్రిలో చేర్చబడినారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయనఅంత్యక్రియలు జరుగుతాయి.

అతివాద. మిత వాద కమ్యూనిస్టు పార్టీలు బాగుసా ములైన అఖిల భారత కిసాన్ సభలో ఎర్పడిన చీలికలు ఇప్పుడు ప్రమాదంగా కానవస్తున్నట్టు న్యూఢిల్లీ వార్త.

శ్రీమతి హేమలతా టాగోర్ మృతి

కలకత్తా అక్టోబర్ 5— విశ్వకవి రవీంద్రనాథ్ టాగోర్ పౌత్రుడైన శ్రీ శేషుడు ద్విజేంద్రనాథటాగోర్ కొడుకు శ్రీమతి హేమలతాటాగోర్ తమ 95వ సంవత్సరంలో నిన్నపాయంత్రం పూర్తిదివంగతులైనారు అమె రాజారామ మోహన్‌రాయ్ యువసమితి రాలు పేద్దు గ్రంథాలను రచించారు

పీకింగ్ దుష్ప్రచారంపై అధికారుల ఖండన

మనజవాన్లుచైనా ప్రాంతంలో ప్రవేశించినట్టు అంగీకరించారనడం అబద్ధమని వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 5— చోలావద్ద కాల్పులకు గురి అయిన అయిదుగురు భారతీయ జవాన్ల మృతదేహాలను తీసుకొనివస్తున్న సమయంలో భారతీయ అధికారి ఒకరు చైనా భూభాగంలోనికి భారతీయదళాలు అక్రమంగా ప్రవేశించినట్టు అంగీకరిస్తూ ఒక ప్రకటన పైనంతకం చేశారని న్యూచైనా వార్తా సంస్థ చేస్తున్న ప్రచారం "పూర్తిగా నిరాధారమైనది, శుద్ధ అబద్ధము" అని అధికార వర్గాలవారు నేడు త్రోసిపుచ్చారు.

భారతీయ అధికారి, మృత దేహాలను స్వాధీనంచేసుకొన్నట్టు వ్రాసిఇచ్చినదిగాని, ఈ ప్రకటన మరేమీకాదని. దానే చైనీయులు తమ ప్రచారంకోసం విసియోగించుకొంటున్నారని ఈ వరాలవారు వివరించారు.

భారతీయ బృందానికి నాయకత్వం వహించిన ఎస్. ఎస్ బాన్‌దే చైనీస్. హిందీ భాషలోగల ఒక ప్రకటనపై సంతకంచేసినట్టు ఆ ప్రకటనలో ఇలా వున్నట్టు న్యూచైనా వార్తా సంస్థ అంటున్నది

"1967 అక్టోబర్ ఒకటవతేదీన కనీ ఎప్పుడర్యల నిమిత్తం చోలావద్ద చైనీస్ భూభాగంలోనికి పొమ్మనకోని వచ్చినపుడు భారత సైనికులు చైనా భూభాగంలో వదిలి వళ్ళిన మృతదేహాలు, అయిదారు..."

నాథులా సంఘర్షణ తర్వాత చోలావద్ద మృతి దేహాలను అప్పగించే సందర్భంలో, ఈ దేహాలను కొనిరావడానికి భారతసైన్యం తరుపున వెళ్ళిన అధికారికి చైనీయులు ఒక ప్రకటన వున్న ఎత్రాన్ని అందించారని, దానిపై సంతకం చేయాలని చైనీయులు కోరారని అధికారవర్గాలవారు వివరించారు.

అయితే, భారతీయ అధికారి ప్రకటన క్రింద కేవలం మృతదేహాలను స్వాధీనం చేసికొన్నట్టు వ్రాసి సంతకంమాత్రం చేశారని, యదార్థం ఇలా వుండగా చైనీయులు అబద్ధపు ప్రచారం సాగిస్తున్నారని వారు తెలియజేశారు.

చోలా వద్ద అయిదుగురు భారతీయ జవాన్ల మృతదేహాలను విన్న చైనీయులు అప్పగించినట్టు గాంగ్టక్‌నుంచి వచ్చినవార్త తెలియజేస్తున్నది

అయితే నాథులా వద్ద కూడా అయిదు జవాన్ల మృత దేహాలను అప్పగించినట్టు చైనీయులు లౌడ్ స్పీకర్ల ద్వారా ప్రచారం చేస్తున్నారు.

చైనీయులు భారతీయ జవాన్ల మృత దేహాలను తమ భూభాగంలోకి లాగుకొని వెళ్ళి, తర్వాత ఆ దేహాలను తిరిగి అప్పగిస్తున్నట్టు ఉదారతను ప్రకటిస్తూ, భారతీయ సైనికులు చైనా భూభాగంలోనికి అక్రమంగా ప్రవేశించగా వారిని కాల్చినట్టు ప్రచారం చేస్తున్నారని కూడా చెప్పబడుతున్నది.

చోలా సంఘటనలో ఇండియా నష్టాలు

21 మంది సైనికుల మృతి, మరొక 21 మందికి గాయాలు

న్యూఢిల్లీ అక్టోబర్ 5— గతవారం సిక్కిం-టిబెట్ సరిహద్దులో చోలా వద్ద జరిగిన సంఘర్షణలో 21 మంది భారత సైనికులు మరణించారని మరొక 21 మంది గాయపడినారని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది. చైనాకు కూడా నష్టాలు ఇంతే వుంటాయని అంచనా వేయబడుతున్నది.

కృష్ణా-గోదావరి నదీజలాల వివాదం

మైసూరు ప్రభుత్వం అభిప్రాయం మార్చుకోని స్థితి

బెంగుళూరు అక్టోబర్ 5—కృష్ణా-గోదావరి నదీజలాల వివాదంపై రేపు ఢిల్లీలో జరగనున్న చర్చల సందర్భంలో మైసూరు మంత్రివర్గం తన వాదాన్ని నేడిక్కడ పునరుద్ఘాటించింది.

నదీజలాల వివాదం సంప్రతింపుల ద్వారా పరిష్కారం అవుతుందేమో చూడడానికి మైసూరు ప్రభుత్వం అక్టోబర్ చివర వరకు వేచి ఉండగలదని రెండు మాసాల క్రితం మైసూరు రాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వం ప్రకటించింది.

అయితే చర్చలు విఫలమైతే మైసూరుకు న్యాయం జరుగజేయడానికి తీసుకోవలసిన చర్యలను గురించి అది పరిశీలించగలదని తెలుస్తున్నది.

నదీజలాల వివాదంపై ఇంజనీర్ల సమావేశం

పాల్గొనడానికి ఆంధ్ర చీఫ్ ఇంజనీర్ విముఖత

న్యూఢిల్లీ, అక్టోబర్ 5— నదీజలాల వివాదానికి సంబంధించి ఇక్కడ జరుగుతున్న ఇంజనీర్ల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి పాల్గొనడానికి ఇష్టపడలేదు.

మహారాష్ట్ర మాజీ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఆనంద్ అధ్యక్షతన గల కేంద్రజల విద్యుత్ సంఘం ఆధ్వర్యంలో ఈ సమావేశం ఏర్పాటైనది. ఆంధ్ర చీఫ్‌ఇంజనీర్ ఈ సమావేశంలో పాల్గొనడానికి సుముఖంగా లేకపోవడమే అందుకు కారణమని తెలుస్తున్నది.

మున్సిపాలిటీలకు చైర్మన్‌ల ఎన్నిక

15 వ తేదీ నాటికి జరగగలదట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 5— సెప్టెంబర్ ఆఖరు వారంలో ఎన్నికలు ముగిసిన 64 మునిసిపాలిటీలకు, చైర్మన్‌ల ఎన్నిక కార్యక్రమం 15 వ తేదీ నాటికి సమాప్తం కాగలదు.

రేపటి నుంచి చైర్మన్‌ల ఎన్నికలు ప్రారంభమౌతాయి.

లోహియా ఆరోగ్యస్థితి ఆందోళనకరం

ఉచ్ఛ్వాస, నిశ్వాసాలు సక్రమంగా జరగనందున ఆక్సిజన్ ఇస్తున్నారట

ప్రధాని ఇందిర, కామరాజ్, జయప్రకాశ్ దంపతులు, మధులిమాయే ప్రభృతుల పరామర్శ

న్యూఢిల్లీ, అక్టోబర్ 5—

డాక్టర్ లోహియా ఆరోగ్య పరిస్థితి నేటి తెల్లవారుఝామున విషమించినట్టు డాక్టర్లు తెలిపారు. ఉచ్ఛ్వాస, నిశ్వాసాలు సక్రమంగా జరగనందున డాక్టర్ లోహియాకు రాత్రి రెండు గంటలనుంచి ఆక్సిజన్ ఇస్తున్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ శ్రీ జయప్రకాశ్ నారాయణ్ దంపతులు, శ్రీ మధులిమాయే ప్రభృతులు నేడు డాక్టర్ లోహియాను పరామర్శించారు. శ్రీ జయప్రకాశ్ దంపతులు రాత్రంతా లోహియావద్దనే ఆసుపత్రిలో గడిపారు.

డాక్టర్ లోహియా ఉచ్ఛ్వాస నిశ్వాసాలు నేటి తెల్లవారుఝామున రెండు గంటలనుంచి సక్రమంగా జరగడంలేదని ఆయనకు చికిత్స చేస్తున్న డాక్టర్లు తెలియజేశారు.

ఉచ్ఛ్వాస నిశ్వాసాలు తప్ప, తక్కిన విషయాలకు సంబంధించి డాక్టర్ లోహియా ఆరోగ్య పరిస్థితిలో ఏమీ మార్పులేదని వారు తెలిపారు.

బొంబాయి నుంచి ప్రముఖ డాక్టర్లను న్యూఢిల్లీకి పిలిపించడం జరిగింది.

నేటి ఉదయం తొమ్మిది గంటలకు లోహియా ఆరోగ్య పరిస్థితి కొంత మెరుగైనట్టు డాక్టర్లు చెప్పారు. ఉచ్ఛ్వాస నిశ్వాసాలు కూడా సుగమయినంగా జరుగుతున్నట్టు చెప్పారు. తెల్లవారుఝామున రెండు గంటల నుంచి డాక్టర్ లోహియాకు ఆక్సిజన్ ఇస్తున్నారు.

డాక్టర్ లోహియా పరిస్థితి ఆందోళనకరంగా వున్నట్టు వార్త అందగానే పలువురు మంత్రులు, పార్లమెంటు సభ్యులు, పార్టీ కార్యకర్తలు నర్సింగ్ హోమ్‌కు అపారంగా రావడం ప్రారంభించారు.

పరిస్థితి కొంత మెరుగైనట్టు ఉదయం అయిదున్నర గంటలకు మాత్రమే డాక్టర్లు తెలియజేశారు. బొంబాయిలోని డాక్టర్లను కూడా టెలిఫోన్ ద్వారా సంప్రతిస్తున్నారు ఉదయం డాక్టర్ లోహియాకు రెండు చెంచాల టీని ఇవ్వడం జరిగింది.

శ్రీజయప్రకాశ్ నారాయణ్, ఆయన పతీమణి, ఆయనతో కర్పూరీ ఠాకూర్, రామానంద తివారీ, ఎస్. ఎం. జోషీ, కిషన్ పట్నాయక్, మధులిమాయే ప్రభృతులు రాత్రంతా డాక్టర్ లోహియా వద్దనే నర్సింగ్ హోమ్‌లో గడిపారు.

ప్రధాని ఇందిర పరామర్శ

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ప్రభృతులు నేటి మధ్యాహ్నం వెల్లింగన్ అనుపత్రికి వెళ్ళి డాక్టర్ లోహియాను పరామర్శించారు.

బీహారు మంత్రివర్గాన్ని తక్షణమే రద్దుచేయాలట

హిందూ మహాసభ నాయకుడు బోధ్‌నారాయణ్ ప్రసాద్ సూచన

పాట్నా, అక్టోబర్ 5— బీహారు మంత్రివర్గాన్ని వెంటనే రద్దుచేసి, రాష్ట్రపతి పాలన క్రింద మధ్యంతర ఎన్నికలు జరపాలని హిందూ మహాసభ బీహారుశాఖ అధ్యక్షుడు శ్రీ బోధ్‌నారాయణ్ ప్రసాద్ విన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

నిన్న చేసిన ఒక పత్రికా ప్రకటనలో బీహారు ప్రభుత్వం రాష్ట్రంలో ఉద్యమం రెండవ అధికార భాషగా చేయాలనే సమస్యను తిరగదోడి మంత్రివర్గాలన్నిటిని ఏర్పరచేసిందని, శాంతి భద్రతలు పరిరక్షించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. ప్రభుత్వానికి అధిక వ్యయాన్ని తెచ్చిపెట్టే విధంగా మంత్రివర్గాన్ని విస్తరించిందని ఆయన అన్నారు. అసెంబ్లీలో మెజారిటి వి కొల్పోయినప్పటికి ప్రజాస్వామ్యవిధానంలో ఇలా వలంబిస్తే దేశాన్ని నాశనంచేస్తున్నదని ఆయన ఆరోపించారు.

చైనా సరిహద్దుకు సమీపంలో అమెరికన్ విమానాల దాడి

పెకాన్, అక్టోబర్ 5 — చైనాకు సరిహద్దైన మైళ్ళ దూరంలోవున్న లక్ష్యాలపై అమెరికన్ విమానాలు విన్న దాడులు జరిపినట్టు ఇక్కడ వెల్లడయినది.

మొన్నకూడ అమెరికన్ విమానాలు చైనా సరిహద్దుకు ఎదిమైళ్ళ దూరంలోవున్న లక్ష్యాలపై దాడులు జరిపాయి.

అనకాపల్లి వర్తక సంఘం (రిజిష్టర్డు)
రజతోత్సవములు ఫోన్ నెం: 255
8-10-67 ఆదివారం ప్రారంభకులు: శ్రీ యల్. ఎన్. బిర్లా
అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ టి. వి. రామయ్యలు
ఆంధ్రప్రదేశ్ బెల్లం వర్తకుల మహాసభ
9-10-67 సోమవారం అనకాపల్లిలో జరుగును
ఇతర రాష్ట్రములకు బెల్లం ఎగుమతి నిషేధింపబడిన కారణంగాను, అమ్మకం ఎన్నో ఇన్‌కంటాక్సులకు గల ఇబ్బందులను చర్చించి తగు నిర్ణయములు తీసికొనుటకు వీలుగా ఆంధ్రదేశమంతటిలోని వర్తక సంఘముల ప్రతినిధులు, వర్తక ప్రముఖులు ఇదే ఆహ్వానముగా స్వీకరించి తప్పక దయచేయ ప్రార్థన.
దెలిగేట్లకు ఉచిత భోజన సదుపాయములు ఏర్పాటు చేయబడినవి.
అనకాపల్లి 5-10-67
తాటికొండ సూర్యనారాయణ అధ్యక్షుడు
కొణతాల జగ్గప్పలస్వామి కార్యదర్శి
8-10-67 డ్యాన్సులు: కుమారి జయశ్రీ & పార్టి
9-10-67 మ్యాజిక్ ప్రదర్శన - రందూ & పార్టీ

శ్రీ అజయ్ ప్రభుత్వానికి బంగ్లా కాంగ్రెసు సమర్థన

అయునపట ఫ్రంట్‌లోని పార్టీలు పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేసినట్టు వెల్లడి

కలకత్తా, అక్టోబర్ 5—

పశ్చిమబెంగాల్‌లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కొనసాగాలని బంగ్లా కాంగ్రెసు సెక్రటేరియట్ అభిప్రాయపడినట్టు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్ కె ధారా ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిని సమీక్షించిన తర్వాత ఒక ప్రకటన విడుదలచేస్తూ, శ్రీ అజయ్ ముఖర్జీపై ఫ్రంట్‌లో తన భాగస్వాములుగావున్న పార్టీలు వెలిబుచ్చిన విశ్వాసం పట్ల బంగ్లా సెక్రటేరియట్ సంతృప్తి వెలిబుచ్చింది.

యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని సమైక్యంగా బలపరచవలసిందిగా ప్రజలకు బంగ్లా కాంగ్రెసు విజ్ఞప్తి చేసింది.

వచ్చే సంవత్సరం రోదసీ ప్రయోగించే నెల రోజులపాటు తిరిగే ఉపగ్రహాలలో పంపడానికి అమెరికాలో 600 కోట్ల లక్షణ జేస్తున్నట్టు వాషింగ్టన్ వార్త.

1967 అక్టోబర్ 6 శుక్రవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ తదియ
తదియ రా॥ 8.52 స్వాతి: మ॥ 10.57
వర్జ్యం - సా॥ 4.11 నుంచి 5.40 వరకు

1967 అక్టోబర్ 7 శనివారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ చవితి
చవితి: సా॥ 4.37 విశాఖ: మ॥ 9.23
వర్జ్యం: మ॥ 1.08 నుంచి 2.38 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

క్షణ క్షణములో....

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ మనస్సు క్షణానికొక విధంగా మారిపోతున్నది. ఒక క్షణంలో ఆయన రాజీనామా తత్యమని సూచన వెలువడుతుంది. మరొక క్షణంలో అట్టి ఆలోచనే లేదని వార్త వస్తుంది. దీనితో పశ్చిమ బెంగాల్ రాజకీయ పరిస్థితి కూడా క్షణ క్షణానికి మారిపోతున్నది.

అయితే, శ్రీ ముఖర్జీ ఎంత దాచాలనుకున్నా దాగని సత్యం ఒకటి ఎన్నడో బయటపడిపోయింది పద్నాలుగు పార్టీల కలయికతో ఏర్పడిన యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో ఆయన విసిగివేసారిపోయారు. ఆ ప్రభుత్వంలో మంత్రులు ఏటి కొకరు లాగితే, కోటి కొకరు లాగుతున్నారు. ఒకరి మాటకు, మరొకరి మాటకు పొంతన వుండదు, మంత్రివర్గ సమావేశాలలో జరిగే నిర్ణయం ఒకటి, వేర్వేరు మంత్రులు చేసేదొకటిగా వుంటున్నది. ఈ పరిస్థితులలో ముఖ్యమంత్రిగా తాను కొనసాగడం కష్టమని శ్రీ ముఖర్జీ కొంతకాలంగా అభిప్రాయపడుతున్న సంగతి రహస్యమేమీ కాదు. పైకి ఏమీ చెప్పకపోయినా, తన రాజీనామా నిర్ణయాన్ని ఆయన వారితో, వీరితో చెబుతూనే వున్నారు.

ఇంతేకాదు; బుధవారం నాడు ఆయన స్వయంగా తన రాజీనామా నిర్ణయం మారబోదని, పశ్చిమ బెంగాల్‌ను మరొక వియత్నాం కానివ్వబోనని అన్నట్టుగా వార్త వెలువడింది. మంత్రివర్గంలోని కమ్యూనిస్టు అతివాదులు వ్యవహరిస్తున్న పద్ధతిని ఆయన తీవ్రంగా విమర్శించారు కూడా.

ఇంత జరిగిన తర్వాత బుధవారం రాత్రికే ఆయన తిరిగి మనసు మార్చుకోవడం విచిత్రమే. మంత్రివర్గ సభ్యులతోను, ఫ్రంట్‌లోని పేర్వేరు పార్టీల నాయకులతోను సమాలోచనలు జరిపిన తర్వాత, మంత్రులు తాము ఆయనతో సహకరించగలమని వాగ్దానాలు చేసి రాజీనామా చేయవద్దని ఒత్తిడిపెట్టిన తర్వాత ఆయన నిర్ణయం మారిపోయింది. ఇది యునైటెడ్ ఫ్రంట్‌లోని పార్టీలకు, ముఖ్యంగా లెఫ్టు కమ్యూనిస్టు పార్టీకి విజయంగానే భావించాలి.

అయితే, ఇది తాత్కాలికమైన సర్దుబాటుగానే తోచక మానదు. మంత్రివర్గ సభ్యులు తాము బాధ్యతాయుతంగా ప్రవర్తించగలమని హామీ ఇవ్వడం ఇది మొదటిసారికాదు. ఇది వరలో చాలాసార్లు అట్టి హామీ లివ్వడం, తిరిగి అందుకు భిన్నంగా వ్యవహరించడం జరిగింది. ఈసారికూడా అంతేజరిగితే ఆశ్చర్యం లేదు. తమతమ పార్టీల ప్రయోజనాల కోసం మంత్రివర్గ సభ్యులు శ్రీ అజయ్ ముఖర్జీని ముఖ్యమంత్రిగా కొనసాగేటు ఒప్పించగలిగినప్పటికి, వారి అంతర్విభేదాలు ఏదోవిధంగా సర్దుబాటు అయినప్పటికి ఎంతకాలం అలా నడుస్తుందనేది అనుమానమే.

శ్రీ అజయ్‌ముఖర్జీ తనంతట తాను రాజీనామా చేయకపోయినా, విధిగా రాజీనామా ఇవ్వక తప్పని సూచనలు కూడా కనిపిస్తున్నాయి. బంగ్లా కాంగ్రెసులోని భారతీయ క్రాంతిదళ్ సభ్యులు ఆయనకు ఎదురుతిరిగారు వారు శ్రీ హుమయూన్‌కబీర్ వర్గానికి చెందినవారు రెండు వారాలలో కమ్యూనిస్టేతర పక్షాలతో మంత్రివర్గాన్ని పునర్నిర్మించకపోతే తాము విడిపోగలమని వారు శ్రీ ముఖర్జీకి "అల్టిమేటం" ఇచ్చారు. బంగ్లా కాంగ్రెసు శాసన సభ్యుల సంఖ్య 31 కాగా, ఇరవైమంది శ్రీ కబీర్ వర్గానికి చెందినవారట వారు 132 మంది కాంగ్రెసు సభ్యుతోచేరితే యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వ పతనం తప్పనిసరి కాగలదు.

ఇటువంటిదే ఏదో పరిణామం పశ్చిమ బెంగాల్‌లో త్వరలో జరుగుతుందనే అనుకోవచ్చు. పశ్చిమబెంగాల్‌లోనే కాక, మిశ్రమ ప్రభుత్వాలున్న పెక్కురాష్ట్రాలు ఇదే విధమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. యు.పి. లో అధికార పక్షంనుంచి స్వతంత్రపార్టీ విడిపోవడమే కాక, సంయుక్త సోషలిస్టుపార్టీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించనున్నది. కేరళలో లెఫ్టు రైట్ కమ్యూనిస్టుల విభేదాలు పెచ్చు పెరుగుతున్నాయి బీహార్, హరియానాలలో సయితం మిశ్రమ ప్రభుత్వాలు ఒడుదుడుకులకు లోనౌతున్నాయి. ఈ తరుణంలో మణిపూర్‌లో కాంగ్రెసు ప్రభుత్వం పోయి మిశ్రమ ప్రభుత్వం రావడం జరుగుతున్నది ఇదొక శోచనీయ పరిణామం. సుస్థిర ప్రభుత్వాలు అత్యవసరమైన ప్రస్తుత విషమ పరిస్థితులలో ఈ విధమైన కప్పల తక్కెడ వ్యవహారాలు ఆందోళనకరమైన వనడంలో సందేహం లేదు

రోదసీ ప్రయోగాలు

మానవుడు రోదసీ యుగంలో ప్రవేశించి పదేళ్ళయింది. 1957 అక్టోబరు 4వ తేదీన మొట్టమొదటి సారిగా భూ మాకర్షణ శక్తిని త్రోసిరాజని, తొలి స్పుత్నిక్ వాతావరణపు పై పొరలలో భూ ప్రదక్షిణం చేసింది. ఆసంఘటన దశమ వార్షికోత్సవాన్ని మొన్న సోవియెట్ యూనియన్ సగర్వంగా జరుపుకున్నది.

పదేళ్ల కిందట ఆనాడు రష్యన్ శాస్త్రజ్ఞులు సాధించిన మహత్తర విజయానికి ప్రపంచం యావత్తు విస్మయ చకితమైంది అంత విస్మయం తిరిగి కలిగినది మరొక్కసారే – మానవునిచే మొదటిసారిగా, తిరిగి రష్యాయే రోదసీయానం చేయించినప్పుడు.

కడచిన పదేళ్ళలో రష్యా, అమెరికాలు వందలకొలది రోదసీ ప్రయోగాలు, చిత్ర విచిత్రమైన వాటిని చేశాయి. కాని, అవేవీ తొలి స్పుత్నిక్, తొలి రోదసీ యాత్రికుడు కలిగించిన ఆశ్చర్యాన్ని కలిగించలేదు. అంతటి మహాశ్చర్యాన్ని కలిగించగల అద్భుత సంఘటన మరొక్కటే మిగిలింది. అది చంద్రగోళంలో మానవుడు పాదం మోపడం.

ఈ మహాత్కార్య సాధనకు అమెరికా, రష్యాలు రెండూ ప్రయత్నిస్తున్నాయి. వాటి ప్రయత్నాలు అనతికాలంలో సఫలం కాగలవనే భావించవచ్చు. ఆ రెండు దేశాలలో ఏది ఈ విజయాన్ని ముందు సాధించినా దాన్ని మానవాళి విజయంగానే సంభావించాలి.

శ్రీ సి. వి. రామన్ వంటి విఖ్యాత శాస్త్రవేత్త ఒక సందర్భంలో ఈ రోదసీ ప్రయోగాల ప్రయోజన మేమిటని నిరసించడం విడ్డూరం. వాటి ప్రయోజనం ఇతరులకంటె ఎక్కువగా ఆయనే ఊహించి వుండాలి. మరి ఆయన ఆ విధంగా భావించడం విడ్డూరమే.

మానవుడిని అన్య జంతులోకంనుంచి వేరు చేస్తున్నది అతనిలోని తాత్త్విక చింతన, జ్ఞాన పిపాస. ఇవే లేనినాడు అతడు మృగప్రాయుడుగానే మిగిలిపోతాడు.

శాస్త్ర పరిశోధనలలో పెక్కింటికి మానవ జీవితంమీద తక్షణ ప్రభావం వుండకపోవచ్చు. అంతమాత్రాన అసలు పరిశోధనలే అక్కర లేదని భావించడం వివేకం కానేరదు. రోదసీ విజ్ఞాన వికాసం ప్రారంభమై ఎంతో కాలం కాలేదు. మున్ముందు అది ఏ విధంగా కొత్త పుంతలు తొక్కనున్నదో ఈనాడు ఊహించడమైనా సాధ్యంకాదు మానవుడు చంద్రమండలంపై అడుగుపెట్టిన తర్వాతి, సుదూర గ్రహాలకు బాటలువేసిన తర్వాతి ఏ సృష్టి రహస్యాలు బయట పడనున్నవో ఎవరికెరుక? ఆ రహస్యాల ప్రభావం మానవుని దైనిక జీవితంపై ఏ విధంగా వుంటుందో ఎవరికి తెలుసు?

గుర్రపు పందాలు

ఉప్పులేని పప్పు ఎవరికి రుచిస్తుంది? కారం లేని కూర చప్పిడికూర కాదా?

గుర్రపు పందాలలో ప్రధానాకర్షణ సునాయాసంగా డబ్బు సంపాదించే అవకాశమే. డబ్బుతో ప్రమేయం లేనిదే గుర్రపు పందాలకు ఎవరు వెడతారు?

గుర్రాలపై పందాలు కాయడాన్ని నిషేధించాలన్నది మద్రాసులో డి. ఎమ్. కె. ప్రభుత్వ కార్యక్రమంలో ఒక అంశం. ఈ నిషేధాలోచనను ఈ ఏడాదికి మద్రాసు ప్రభుత్వం వాయిదా వేసుకున్నది.

నిషేధించదలిస్తే, అసలు గుర్రపు పందాలనే నిషేధించాలిగాని, డబ్బుతో పందెం కాయడాన్ని మాత్రమే నిషేధించాలను కోవడం దేనికో?

గుర్రపు పందాలలో ఓడిపోయినవాడు ఎప్పటికప్పుడు ఇకపైచస్తే పందాలకు వెళ్ల కూడదనుకుంటాడు; వెడుతూనే ఉంటాడు. పందాలను నిషేధించడం గురించి వచ్చేఏడాది ఆలోచించగలమని ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై చేసిన ప్రకటనకూడా అటువంటిదేనేమో.

కేరళ రాజకీయాలు

పరస్పరం పొత్తుగిట్టని పార్టీలు: అధికారం వదలని అవకాశవాదం

కేరళలో అరు మాసాల నుంచి అధికారంలో వున్న యునైటెడ్ ఫ్రంట్‌లో ఇప్పుడు "యూనిటీ" లేదు తర వెనుక ఇప్పుడు దానిలో విపరీతమైన చీలికలు. అభిప్రాయ భేదాలు ఏర్పడ్డాయి.

ఈ ఫ్రంట్‌లో పరస్పర వ్యతిరేకమైన పార్టీలు వున్నాయి వీటి అదర్శాలు పరస్పర విరుద్ధం. దీనిలో మితవాద కమ్యూనిస్టు పార్టీ అతివాద కమ్యూనిస్టు పార్టీ రిలయ్యబనరీ సోషలిస్టు పార్టీ కేరళ సోషలిస్టు పార్టీ మతతత్వ ఎక్స్‌మైనమ్ గ్రూప్. సంయుక్త సోషలిస్టు పార్టీ, కన్జర్వేటివ్ పార్టీలు వున్నాయి.

ఈ పార్టీలన్నింటికి ఒకే ఒక సమస్య కమ్యూనిస్టు అది కాంగ్రెసు వ్యతిరేకత ఒకేఒక ఆశయం. అధికారంలో వుండడం.

కేంద్రంలో మిశ్రమ ప్రభుత్వ విధానాలకు పార్టీల సమన్వయ సంఘాలు ఏర్పడుతూ వుంటాయి ఇక్కడ ప్రతిపార్టీకి సమానమైన ప్రాతినిధ్యం వుంటుంది కాని, 134 మంది సభ్యులుగల అసెంబ్లీలో 54 స్థానాలుగల అతివాద కమ్యూనిస్టుపార్టీదే ఈ సమన్వయ సంఘంలో ప్రాబల్యం. అందువల్ల, మధ్యంతర ఎన్నికలు రద్దు చేయాలని కోరిన ముస్లిం లీగ్ ఒకరికి అతివాద కమ్యూనిస్టుల ఒత్తిడికి లొంగిపోయింది

ఎన్నికల విషయంలో పరిపూర్ణాధికారం తమ పార్టీ సభ్యుడైన ఆరుగురు మంత్రులు చూడాలని ఎస్. ఎస్. పి. మొదట పట్టుబట్టింది కాని, చివరికి ఈ బాధ్యతను కూడా వదిలిపెట్టాలే స్వీకరించాడు. అక్కడితో ఆ కథ పూర్తి అయింది.

తదుపరి ఎస్. ఎస్. పి. చైర్మన్, మంత్రి వర్గ సభ్యుడైన పి ఆర్ కురూప్‌ను "ఫెయిల్" చేశారు పోలీసులు చూసీ చూడనట్టున్నారు. ఈ చర్య విరుద్ధ పార్టీలకు తాను స్వస్తి చెబుతానని ఆయన బాహాటంగా అన్నాడు కాని, మార్క్సిస్టు ముఖ్యమంత్రి మరొకవిధంగా భావించాడు పరోక్షంగా ఫెయిల్ యత్నకారంగా సాగుతున్నాయి.

ఇటీవల మంత్రివర్గంలోని ఇతర పార్టీలు అతివాద కమ్యూనిస్టు పార్టీపై దాడి ప్రారంభించాయి. ప్రజల అవసరాల విషయంలో ప్రభుత్వం "విస్మరించిన ధోరణిలో వ్యవహరిస్తున్నదని ఇటీవల ఎస్. ఎస్. పి. కి చెందిన ఆర్థిక మంత్రి శ్రీ సి. కె. కుంజూ విమర్శించాడు.

రాష్ట్రంలో ఆహార పరిస్థితిని ఫ్రంట్ ప్రభుత్వం పరిష్కరించలేక పోయిందని శాంతి భద్రతల పరిస్థితి క్షీణించిందని ఆయన ఇటీవల ఒక లిఖిత పూర్వకమైన ప్రకటనలో విమర్శించాడు. అతివాద కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యాలయం కతనం ప్రకారం మంత్రి వర్గంలో వి మార్క్సిస్టు మంత్రులు అవినీతిపరులని శ్రీ కుంజూ ఆరోపించారట. సమన్వయ సంఘం కార్యదర్శి అతివాద కమ్యూనిస్టు పార్టీ సహాయ కార్యదర్శి అయిన శ్రీ ఏ. రాఘవన్ ఇందుకు శ్రీ కుంజూను సంజాయిషీ కూడా అడిగారట.

ఇది యిలా వుండగా కేరళ ముస్లింలీగ్ ఉపాధ్యక్షుడు శ్రీ అబ్దుల్లా కోయా కూడా శ్రీ కుంజూ వైఖరిని సమర్థిస్తూ పోలీసు విధానంలో ఎక్కడో లోపం వున్నదని అన్నారు.

మితవాదుల బాధ

ఇక మితవాద కమ్యూనిస్టులు కూడా సంతోషంగా లేరు. ఓనం పండుగ సమయంలో చరిత్రలో మొదటి సారిగా కేరళ ప్రజలు పస్తుపడుకోవడానికి అతివాద కమ్యూనిస్టు పార్టీకి చెందిన ఆహారమంత్రి దాధ్యుడని వీరు అంటున్నారు. పాల్ఘాట్ జిల్లాలో బియ్యం మిలలను స్వాధీనం చేసుకోకుండా, పెద్ద పెద్ద భూస్వాములనుంచి ధాన్య సేకరణ జరపకుండాను అతివాద ఆహార మంత్రి నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇందుకు కారణం ఆ జిల్లా అతివాదులకు బలమైన కేంద్రం కావడమేనని వీరు ఆరోపిస్తున్నారు

ఒక ప్రక్క ఉత్తర కేరళలో వి వ్యవసాయ దారులు తమ లెవీ రాకీం కింద ఎదిహేను వేల టన్నుల ధాన్యాన్ని యివ డానికి సిద్ధంగా వుండగా, ఓనం పండుగ ముందు అతివాద కమ్యూనిస్టు ప్రజలను కేంద్రానికి వ్యతిరేకంగా ఆందోళన చేయవచ్చనిందగా వుంటోన్నారని. దీనిలో ఎమి సబబున్నదని మితవాద కమ్యూనిస్టులు అడుగుతున్నారు.

శ్రీ
సి. సి. జోసెఫ్

ఈ విషయాన్ని చెప్పడానికి త్రివేంద్రం ఒక ప్రతినిధివర్గం వెళ్ళేవరకు కేరళ ఆహార శాఖ మిన్నకున్నదని వీరు అంటున్నారు. ఈ ధాన్యాన్ని ముందుగా సేకరించడం ఇ ఓనం పండుగకు ప్రజలకు రోజుకు కనిపించ అదు బొన్సుల రేషన్ అయినా యివ్వడానికి వీలుండేదని మితవాదులు అంటున్నారు

సమన్వయ సంఘం ఆమోదించిన ప్రవర్తన నియమావళిని మార్క్సిస్టులు పాటించడం లేదని మితవాద కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సంఘం హెచ్చరించింది.

థామస్‌పై దాడి

మితవాది కమ్యూనిస్టు వాణిజ్య చెందిన పరిశ్రమల మంత్రి శ్రీ థామస్‌ను అతివాదులు విమర్శించడంకు వారిని మితవాదులు ఇప్పటికీ దుయ్యబడుతున్నారు.

శ్రీ థామస్ ముఖ్యమంత్రితో సంప్రతించి ఒక పారిశ్రామిక విధానాన్ని రూపొందించాడు దాన్ని సమన్వయ సంఘం కూడా ఆమోదించింది. దీని ప్రకారం రాష్ట్రంలో పన్నెండు వందలు పెద్ద, చిన్న పరిశ్రమలు నెలకొల్పబడతాయి ఈ విధంగా రాష్ట్ర పారిశ్రామిక చరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభం కాగలదని దానితో సమశోదయం కాగలదని విస్పష్టక పరిశీలకులు అన్నారు. ఈ పారిశ్రామిక విధానాన్ని అతివాద కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ నుందరయ్య తీవ్రంగా విమర్శించాడు. ఇందుకు ఆయన మూడు కారణాలు చెప్పారు. ఒకటి పెట్టుబడిదారులను ఆకర్షించడానికే అది వుద్దేశించబడిందట. రెండు కార్మికుల ప్రయోజనాలకు అది భంగకరమట. కేరళ పారిశ్రామికాభివృద్ధిపట కేంద్రం అనుసరిస్తున్న పద్ధతికన్నా పూర్వకమైన విధానాన్ని అది తగినంతగా కలిగించలేదట కేరళలో వి మార్క్సిస్టు కమ్యూనిస్టు అగ్రనాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ కూడా నుందరయ్య ప్రకటనను గట్టిగా సమర్థించాడు. ఈ పారిశ్రామిక విధానాన్ని సవరించాలని కూడా ఆయన హెచ్చరించాడు. కాని, మితవాద కమ్యూనిస్టులను బాధిస్తున్నదేమంటే, ఈ పారిశ్రామిక విధానాన్ని రూపొందించిన ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ ఇప్పుడు మాట్లాడకుండా మౌనం వహించడం!

ఈ పారిశ్రామిక విధానాన్ని మార్చవలసిన అవసరకతను అంగీకరించవలసి వుంచినవి శ్రీనంబూద్రిపాద్ భావించి వుండవచు

కేరళ ప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని అతివాద కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ మదురై సమావేశంలో ఖండించడమే కాదు చైనా కమ్యూనిస్టుల ఎత్తిక "రెడ్‌ఫ్లాగ్" శ్రీ నంబూద్రిపాదను రివిజనిస్టు అని ఖండించి కార్మికులు ఈ విధానాన్ని ప్రతిఘటించాలని పేర్కొన్నది.

ఈ పారిశ్రామిక విధానాన్ని సవరించే ప్రసక్తే లేదని, ఏడు సంవత్సరాల ఫ్రంట్ అధికారంలో వున్నంత వరకు ఆ ధానం అమలుజరుగుతుందని శ్రీ థామస్ మొన్న సెప్టెంబర్ 22వ తేదీ ధైర్యంగా ప్రకటించారు.

సెప్టెంబర్ 11న కూడా తలపెట్టిన కేరళ బంద్ కార్యక్రమాన్ని మితవాదులు పూర్తిగా బలపరచ నందుకు అతివాదులు వారిని నిందిస్తున్నారు. ఆహార సమస్యను సాకుగా తీసుకొని మొత్తం రాష్ట్రాన్ని కేంద్రానికి వ్యతిరేక పోరాటంలో దింపాలన్నది అతివాదుల వుద్దేశం

ఈ సమయంలో మితవాద కమ్యూనిస్టులే కాక, ఎస్. ఎస్. పి. ఆర్. ఎస్. పి. ముస్లింలీగ్‌లు కూడా అతివాదులను అనుసరించడానికి వ్యతిరేకిస్తున్నారు

అతివాదుల పై బరి రాష్ట్ర ప్రయోజనాల కంటె పార్టీ ప్రయోజనాలకు వుదికిలిచినట్టుగా కనబడుతున్నదని వీరంటారు అంటున్నారు అతివాద కమ్యూనిస్టు నాయకత్వంపట వీరు గం భీరమ తొలగిపోయింది.

అంటే, ఇలు మాత్రాన యునైటెడ్ ఫ్రంట్ ముక్కచెక్కలై పోతున్నదని కాదు. ఆరోజు ఇంకా దూరంలోనే వుంది. అతివాద కమ్యూనిస్టు పార్టీయే అసెంబ్లీలో పెద్ద పార్టీ, మితవాదులకు, ఎస్. ఎస్. పి. కి చెరి 20 స్థానాలు. ముస్లింలీగ్‌కు పదిహేడు స్థానాలు. ఆర్ ఎస్. పి. కి మూడు స్థానాలు. కె.టి.పి. కి రెండుస్థానాలు, కె ఎస్ పి కి ఒకటి వున్నాయి. అందువల్ల. అతివాదులకు తమ బలం తెలుసు. మిగిలిన పార్టీలవాళ్ళకి కూడా తమకు ఈ సీటు రావడానికి అతివాదులే కారణమని తెలుసు.

అధికార వ్యామోహం

ఇప్పుడు ఈ పార్టీలన్ని ఇలా ఎందుకు ఆందోళన చేస్తున్నవంటే రాబోయే ఎన్నికలలో ప్రజల ద్వేషిలో తమ స్థానాలు పెంచుకోడానికే. ఏది ఏమైనా, మంత్రి పదవులను పోగొట్టుకోడానికి మాత్రం ఏ పార్టీ సిద్ధంగా లేదు

నంబూద్రిపాదీ ప్రభుత్వం పతనమైనా, రాష్ట్రపతి పాలనకంటె గిత్యంతరం కనిపించడంలేదు. ఇక కాంగ్రెసు రెండు వర్గాలుగా చీలిపోయింది. అసలు కాంగ్రెసుకు తొమ్మిది స్థానాలు. కేరళ కాంగ్రెసుకు అయిదు స్థానాలు వున్నాయి. అందువల్ల. దాన్ని ఒక రాజకీయ పక్షంగా ఎవ్వరూ పరిగణించడంలేదు

కాగా, ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ మంత్రి పదవులను మాత్రం వదలకుండా ఈ "కలగూరగంప" ప్రభుత్వంలో వి పార్టీలు ఇలాగే కాలం గడుపుతూవుంటే, ఓటరు మాత్రం నిస్సహాయుడుగా అలాగే చూస్తూ వూర్వోరు.

(నాపెన్)

వార్తలలోనివ్యక్తి

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి

శ్రీ అజయ్ ముఖర్జీ



"ముంపు నయ్యి వెనుక గొయ్యి" అన్నట్టు తయారయింది ఎన్నికల పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ కుమార్ ముఖర్జీ పని. తనను ముఖ్యమంత్రి చేసిన అతివాద కమ్యూనిస్టులు ఆయనకు కొరకరాని కొయ్యగా తయారయ్యారు. కాని, వారిని కాదనలేడు. కాదంటే ఆయన పేరు ప్రతిష్ఠలు దెబ్బతినవచ్చు. అతివాదులు ఆయనపై చేసేదాడికి ఆయనతట్టుకోలేక పోవచ్చు. నిన్నటి వరకు ఆయనను అత్యుదయవాది అన్నవారు ఇక అవకాశవాది అనవచ్చు; నిన్నటి వరకు పీడిత ప్రజల ప్రతినిధి అన్నవారే ఇప్పుడు పెట్టుబడిదార్ల ఏజెంటు అనవచ్చు.

కాని, అలా అంటారని భయపడి ఆయన అతివాదుల మితిమీరిన ప్రవర్తనను ఎలా సహించగలడు? దీనికితోడు అతివాద లకు మంత్రివర్గం నుంచి స్వస్తి చెప్పకపోతే. అసలుకే మోసం వస్తుందని వ్యవస్థీయుల అభిప్రాయం. అందువల్ల. అజయ్ ముఖర్జీకు కుడితిలో పడ్డ ఈగవలె అయింది.

ఎవరేమనుకున్నా సరే, ఆ "తొట్టి"లో నుంచి బయటపడితే బాగునని ఆయన కాంగ్రెసువారితో మంతనాలు జరిపాడు. కాంగ్రెసు సహకారంతో ఆయనతిరిగి మంత్రి వర్గాన్ని నిరి,పదగలదన్న విషయం కొయ మయ్యే సరికి అతివాదులకు మతిపోయింది. అజయుని అడ్డం పెటుకుని ఎమిచేసినా యిబ్బందిలేదు. కాని, ఆ అడ్డంకాస్త తొలగిపోతే. అసలు రూపం బయటపడవచ్చు. అందువల. అల్లరిచేస్తున్న పిల్లలు తండ్రి కాళ్ళ పెళ్ళిపోతానని బెదిరిస్తే దారికి వచ్చినట్టు అతివాద కమ్యూనిస్టులు లెంపలు వేసుకుని బుద్ధిగా వుంటామని అజయ్ ముఖర్జీకి హామీనిచ్చినట్టు కనిపిస్తున్నది. దీనికి, అజయ్ ముఖర్జీ ఈ పరిణామాన్ని సాధించడానికే ఈ తతంగం జరిపించినట్టు ఒక అభిప్రాయం. అసలు అజయ్ ముఖర్జీ ఈ "నాటకం" ఎందుకు ఆడుతున్నాడో తనకు తెలియడం లేదని అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ జ్యోతిబాసు మొన్న ఆశ్చర్యం వెలిబుచ్చాడు. ఈ నాటకం దేనికో ఆయనకు ఇప్పుడు అర్థమై వుంటుంది.

శ్రీ అజయ్ ముఖర్జీ నిజాయితీపరుడని, నిర్మొగమాటి అని పేరుపొందాడు. ఆయన బ్రహ్మదారి, ఏలా పీట లేకపోవడం వల్ల స్వార్థం తక్కువగా వుండడానికే హేతు అవకాశం దానికి తోడు గాంధీ జంలో పాల్గొనడం వున్నవాడు కావడంవల్ల ఎరాడంతర జీవనానికి కూడా అలవాటు పడ్డాడు. అందువల్లనే, ముఖ్యమంత్రి అయినా ప్రభుత్వం లివంలో వుండకుండా తాను మొన్నటివరకువు ఉన్న ఇంట్లోనే ఇప్పుడు కూడా వుండడానికి సిద్ధపడ్డాడు.

ఆయన పశ్చిమ బెంగాల్ పి సి సి. అధ్యక్షుడుగా వున్నప్పుడు ఎన్నికలు జరిగాయి. ముక్కుసూటిగా వ్యవహరించడానికి. అది అసి.సి.సి ధాన అతుల్యఘోషకు గొంతుకలో పచ్చి వెలక్కాయగా తయారయింది. కామరాజ్ ఎత్తకం కింద రాష్ట్ర మంత్రి పదవిని వదలి పెట్టి కాంగ్రెసులోని కల్మషాన్ని జేరనం చేద్దామని వచ్చిన శ్రీ ముఖర్జీకి నిరాశాదాయకత్వం కలిగించగా, అటు కాంగ్రెసు నుంచి వెళ్ళిపోనూ లేక ఇటు మాత్రం తొంగిపోయింది.

అంటే, ఇలు మాత్రాన యునైటెడ్ ఫ్రంట్ ముక్కచెక్కలై పోతున్నదని కాదు. ఆరోజు ఇంకా దూరంలోనే వుంది. అతివాద కమ్యూనిస్టు పార్టీయే అసెంబ్లీలో పెద్ద పార్టీ, మితవాదులకు, ఎస్. ఎస్. పి. కి చెరి 20 స్థానాలు. ముస్లింలీగ్‌కు పదిహేడు స్థానాలు. ఆర్ ఎస్. పి. కి మూడు స్థానాలు. కె.టి.పి. కి రెండుస్థానాలు, కె ఎస్ పి కి ఒకటి వున్నాయి. అందువల్ల. అతివాదులకు తమ బలం తెలుసు. మిగిలిన పార్టీలవాళ్ళకి కూడా తమకు ఈ సీటు రావడానికి అతివాదులే కారణమని తెలుసు.

అధికార వ్యామోహం

ఇప్పుడు ఈ పార్టీలన్ని ఇలా ఎందుకు ఆందోళన చేస్తున్నవంటే రాబోయే ఎన్నికలలో ప్రజల ద్వేషిలో తమ స్థానాలు పెంచుకోడానికే. ఏది ఏమైనా, మంత్రి పదవులను పోగొట్టుకోడానికి మాత్రం ఏ పార్టీ సిద్ధంగా లేదు

నంబూద్రిపాదీ ప్రభుత్వం పతనమైనా, రాష్ట్రపతి పాలనకంటె గిత్యంతరం కనిపించడంలేదు. ఇక కాంగ్రెసు రెండు వర్గాలుగా చీలిపోయింది. అసలు కాంగ్రెసుకు తొమ్మిది స్థానాలు. కేరళ కాంగ్రెసుకు అయిదు స్థానాలు వున్నాయి. అందువల. దాన్ని ఒక రాజకీయ పక్షంగా ఎవ్వరూ పరిగణించడంలేదు

కాగా, ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ మంత్రి పదవులను మాత్రం వదలకుండా ఈ "కలగూరగంప" ప్రభుత్వంలో వి పార్టీలు ఇలాగే కాలం గడుపుతూవుంటే, ఓటరు మాత్రం నిస్సహాయుడుగా అలాగే చూస్తూ వూర్వోరు.

(నాపెన్)

అస్సాంలో వరదలు

షిల్లాంగ్, అక్టోబర్ 6— గత కొద్ది రోజులుగా కురిసిన భారీ వర్షాల వలితంగా అస్సాంలోని అనేక నదులు పొంగినట్టు తెలుస్తున్నది. పలుప్రాంతాలలో రోడ్డు రవాణాకు అంతరాయం కలిగింది.

ఏమైనప్పటికి అస్సాంలోని పెద్ద నదీ బ్రహ్మపుత్ర మాత్రం రాష్ట్రంలో ఎక్కడా ప్రమాదస్థాయిని దాటలేదని తెలుస్తున్నది.

వైస్ ఛాన్సలరు గడ్డిబొమ్మ దహనం

తెనాలిలో విద్యార్థుల చర్య

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, అక్టోబర్ 6— నాగార్జున వి, ఎన్. ఆర్. కళాశాల విద్యార్థులు మోడి-ఫైడ్ లెగ్యులేషన్సును రద్దుచేయాలని కోరుతూ ఏడవ రోజున కూడా సమ్మెను కొనసాగించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలరు గడ్డిబొమ్మను ప్రధాన వీధుల లగించి వార్షిక తేదీన పూర్తిగింది విద్యార్థులు తగులపెట్టారు. సమ్మె పరిస్థితిని ఎదుర్కొడానికి నాలుగు, అయిదవ తేదీలను సెలవుదినాలుగా యాజమాన్యం ప్రకటించింది.

శ్రీకాకుళంలో విద్యార్థుల సమ్మె

శ్రీకాకుళం, అక్టోబర్ 6— డిగ్రీ కోర్సుల మోడిఫైడ్ కొత్త నిబంధనలను ఉపసంహరించాలని కోరుతూ శ్రీకాకుళంలోని అర్ట్స్ కళాశాల విద్యార్థులు నిన్న సమ్మె చేశారు

మోడిఫైడ్ కొత్త నిబంధనలను ఉపసంహరించాలని విజ్ఞప్తి చేస్తూ వైస్ ఛాన్సలర్‌కు విద్యార్థి సంఘం అధ్యక్షుడు ఒక తంతి పంపించారు.

చీరాల కళాశాల విద్యార్థుల ఆందోళన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, అక్టోబరు 6— సవరించిన సూరిన విద్యా విధానం వల్ల విద్యార్థులకు అధికభారం కలుగుతుందని, అందువల్ల దీనిని రద్దుచేసి రివైజుడు రిగ్యులేషన్సునే అమలులో వుంచవలెనని కోరుతున్న చీరాల వి, ఆర్, ఎస్, వై. ఆర్, ఎన్ కళాశాల విద్యార్థులు నినాదాలు చేస్తూ వు విధులలో ఊరేగింపుగా ఆందోళన చేశారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి జాడీశ్వర రావు పరిస్థితి వివరిస్తూ విద్యార్థులు సమ్మె నోటీసు ఇచ్చారని, కళాశాల మాత్రం మామూలుగానే పని చేస్తున్నదని చెప్పారు. పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నది.

నూజివీడు తాలూకాలో కేంద్రమంత్రి పర్యటన

దుర్భిక్ష నివారణ కృషికి డాక్టరు కె. ఎల్. రావు హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నూజివీడు, అక్టోబరు 6— కేంద్ర జల. విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి డాక్టరు కె. ఎల్ రావు దుర్భిక్షప్రాంతమైన నూజివీడు తాలూకా గ్రామాలలో గత నెల 29వ తేదీన పర్యటించారు. పర్యటనలో రాష్ట్ర మాజీమంత్రి, శాసనసభ్యులు శ్రీ ఎం. ఆర్ అప్పారావు, పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ తళ్ళ అప్పారావు తాలూకా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అక్కిరెడ్డి అచ్యుతరామయ్య అగిరిపల్లి సర్పంచ్ శ

శ్రీ అజయ్‌ముఖర్జీకి శ్రీ కబీర్ వర్గం "అల్టిమేటమ్"

15 రోజులలో మంత్రివర్గంనుంచి అతివాద కమ్యూనిస్టులను తొలగించకపోతే ఫ్రంట్‌నుంచి వైదొలగగలమని హెచ్చరిక

కలకత్తా, అక్టోబర్ 4—

మంత్రివర్గం నుంచి అతివాద కమ్యూనిస్టు సభ్యులను 15 రోజులలోపుగా తొలగించని పక్షంలో ఫ్రంట్ నుంచి వైదొలగగలమని హుమయూన్ కబీర్ వర్గం శ్రీ అజయ్ ముఖర్జీకి "అల్టిమేటమ్" యిచ్చినట్టు అభిజ్ఞవర్గాలవారు తెలియజేశారు.

కబీర్ వర్గంవారు డాక్టర్ పి.సి. ఘోష్ నాయకత్వాన మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడానికి యత్నించగలరని కూడా ఆ వర్గాలవారు తెలియజేశారు.

ఫ్రంట్ ప్రభుత్వంలోని వివిధ పార్టీలు రేపు విడివిడిగా సమావేశమై రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిని గురించి చర్చించిన తరాతి శ్రీ అజయ్‌ముఖర్జీ ఒక ప్రకటన చేస్తారు.

యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలోని రాజకీయ సంక్షోభం శాంతియుతంగా సమసిపోయినట్టుగా కానవస్తున్నది

ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ తన సహచరులతోను, ఫ్రంట్‌లోని పార్టీల ప్రతినిధులతోను నేటి సాయంత్రం రెండుగంటల పాటు చర్చలు జరిపిన అనంతరం ఒక సంగతి స్పష్టంగా చెప్పారు. డాక్టర్ పి.సి. ఘోష్ ఈ సమావేశానికి హాజరుకాలేదు

ఆయన నేటిరాత్రి శ్రీ అజయ్ ముఖర్జీతో విడిగా చర్చలు జరుపుతారు.

అంతకుముందు శ్రీ ముఖర్జీ తన సహచరులను గ్రూపులవారీగా కలుసుకొని అక్టోబరు రెండవతేదీన తాను రాష్ట్రగవర్నరును కలుసుకొనడానికి దారితీసిన పరిస్థితులను గురించి వివరించారు.

విరిత కార్యక్రమం ప్రకారం శ్రీ ముఖర్జీ రేపు రాష్ట్ర గవర్నరు శ్రీ ధర్మవీరను కలుసుకొని మంత్రివర్గం రాజీనామా సమర్పించిన విషయాన్ని తెలియజేస్తారు.

శ్రీ ముఖర్జీ రేపు రాజీనామా చేయబోవు మంత్రి వర్గం అసెంబ్లీయందు తెలియజేశారు.

ఈ విషయమై ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి ముఖ్యమంత్రి నిరాకరించారు.

యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలోని రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితిని గురించి యునైటెడ్ ఫ్రంటతో రెండు గంటలపాటు చర్చలు జరిపిన తర్వాత ముఖ్యమంత్రి పత్రికల వారితో మాట్లాడుతూ "రేపు ఉదయం యునైటెడ్ ఫ్రంట్ లెజిస్లేచరీ పార్టీతో మరికొన్ని చర్చలు జరిపిన తర్వాత ఒక ప్రకటన చేస్తాను" అని తెలియచేశారు.

ప్రభుత్వ నిర్వహణలో ఒక్కుల

యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని నిర్వహించడంలో తాను ఎదుర్కొంటున్న చిక్కులను నేటి సమావేశంలో శ్రీ అజయ్ ముఖర్జీ వివరించినట్టు తెలుస్తున్నది.

'కబీర్ వర్గం అల్టిమేటమ్'

ఇది ఇలా వుండగా మంత్రివర్గం నుంచి అతివాద కమ్యూనిస్టులను తొలగించకపోతే తాము అసెంబ్లీలో జాతీయ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీనుంచి వైదొలగగలమని హుమాయూన్ కబీర్ వర్గం శ్రీ అజయ్ ముఖర్జీకి అల్టిమేటమ్ ఇచ్చినట్టు అభిజ్ఞవర్గాలవారు తెలియజేశారు

రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడటంలో అవరోధంగా వుంటున్న "పంటు నిద్రోహశక్తులను" 15 రోజులలోగా తొలగించడం, లేదా మంత్రివర్గం రాజీనామా సమర్పించడం జరగకపోతే ఈ పార్టీనుంచి వైదొలగడం తప్ప ప్రత్యామ్నాయ మార్గం లేదని వారు శ్రీ అజయ్ ముఖర్జీకి స్పష్టం చేసినట్టు తెలుస్తున్నది.

డాక్టర్ పి. సి. ఘోష్ నాయకత్వాన మిశ్రమ మంత్రివర్గం

మంత్రివర్గంలో మార్క్సిస్టు కమ్యూనిస్టు మంత్రుల నాయకత్వాన వున్నవర్గంతో సంబంధాలను శ్రీ ముఖర్జీ తెంచుకొనలేకపోతే కబీర్ వర్గం కాంగ్రెసు కాంగ్రెసునుంచి విడిపోయి డాక్టర్ పి.సి. ఘోష్ నాయకత్వాన మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడానికి యత్నించవచ్చునని ఆ వర్గాలవారు చెప్పారు

శ్రీ అజయ్ ముఖర్జీ నాయకత్వాన ఏర్పడే కొత్త మంత్రి వర్గంలో చేరడానికి సిద్ధంగా లేమని చెబుతున్న కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ డాక్టర్ పి. సి. ఘోష్ నాయకత్వాన మిశ్రమ ప్రభుత్వం ఏర్పడితే, దానిలో చేరడానికి అంగీకరించగలరని ఈ వర్గాలవారు అంటున్నారు

ప్రస్తుత మంత్రివర్గం ఎడిపోయినతర్వాత డాక్టర్ పి. సి. ఘోష్ వంటి వ్యక్తి నాయకత్వాన మిశ్రమ మంత్రివర్గం ఏర్పడితే దాని లో చేరే అవకాశాలు లేకపోలేవని కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ వర్గాలవారు తెలియజేశారు.

ప్రస్తుత సూచనల ప్రకారం ఇది వచ్చే రోజులలో జరగవచ్చునని అనుకుంటున్నారు

శ్రీనగర్‌లో స్వల్ప సంఘర్షణలు

మంగళవారం కాల్పులలో గాయపడినవారిలో మరిఇద్దరి మృతి

శ్రీనగర్, అక్టోబర్ 4—నిన్న అర్ధరాత్రి కాల్పులలో గాయపడినవారిలో మరి ఇద్దరు మరణించడంతో మృతుల సంఖ్య నాలుగుకు పెరిగింది

నగరంలో వాగిడ్యుత్ దేహాలను నేటి ఉదయం పైన ఈ రెగింపులో శ్మశాన వాటికకు తీసుకు వెళ్ళారు, నేడు నగరంలో పూర్తి హర్తాల్ జరిగినది. రోడ్లపై బస్సులు తిరగలేదు.

నగర మధ్యభాగంలో రాళ్ళు దుప్పుకొనడంవంటి స్వల్ప సంఘర్షణలు జరిగినవి కాని, పోలీసులు అప్రమత్తులై వ్యతిరేకించి మందుగుండును వెదజల్లారు.

తిరిగి కర్ఫ్యూ విధింపు

జిల్లా మేజిస్ట్రేటు నేటి మధ్యాహ్నం ఒంటిగంటనుంచి రేపు ఉదయం 7.00 గంటల వరకు తిరిగి కర్ఫ్యూ విధిస్తూ ఉత్తర్వు జారీచేశారు.

ఢిల్లీ - కరాచీలమధ్య వాణిజ్య సౌకర్యాల పునరుద్ధరణ

కరాచీలో 9, 10 తేదీలలో ఇరుదేశాల అధికారుల చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 4 — ఇండియా పాకిస్తాన్ లమధ్య వాణిజ్య సౌకర్యాల పునరుద్ధరణకు ఇరుదేశాల మధ్యకరాచీలో తొమ్మిది, పది తేదీలలో సంప్రదింపులు జరుగనున్నవి.

భారత విదేశాంగ శాఖ మాచిచిన తేదీలకు పాకిస్తాన్ ప్రభుత్వం అమోదం తెలిపింది.

భారతీయ ప్రతినిధి వర్గం చర్చలలో పాల్గొనే విషయం ఎరిమిదవ తేదీన ఇక్కడనుంచి కరాచీ బయలుదేరనున్నది. భారత ప్రతినిధి వర్గంలో తంతి, తపాలా శాఖకు చెందిన ఇద్దరు అధికారులు. విదేశాంగ శాఖకుచెందిన అధికారి ఒకరు వుంటారు.

పాకిస్తాన్ హైకమిషనర్ శ్రీ అర్షద్ హుసేన్ నిన్న విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ రాజేశ్వర్ దయాళ్‌ను కలుసుకొన్నారు.

అక్టోబరు 10 వ తేదీన పాలిటెక్నిక్ సంస్థలను తిరిగి ప్రారంభించినప్పుడు తమ తరగతులకు విద్యార్థులు శాంతియుతంగా హాజరు కావాలని వారు మూసివేయవలసి రాలేదని రాజస్థాన్ ప్రభుత్వం హెచ్చరించినట్టు జైపూర్ వార్త.

ఇండియా, చైనా సంబంధాలు

త్వరలో మెరుగుపడే సూచనలు లేవని శ్రీ మురార్జి వివరణ

బాన్, అక్టోబర్ 5—చైనాతో ఇండియా సంబంధాలు సమీప భవిష్యత్తులో మెరుగుపడగల అవకాశం లేదని ఇండియా ఉపప్రధాని శ్రీ మురార్జి దేశాయ్ నిన్న ఇక్కడ వివరించారు.

ఇండియా-చైనా సరిహద్దు సంఘటనలు పెద్ద సంఘర్షణగా మారే సూచనలు లేవని ఆయన అన్నారు.

చైనాతో దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకొనడం జరగాలదా? అని పత్రికా విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన జవాబు చెబుతూ 'అట్టి చర్య దేశానికి ప్రయోజనకరమైనది. కావిది ఎరిగించవలసి వుంటుందో' అని అన్నారు.

నేడే శ్రీ మురార్జి ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, అక్టోబర్, 5—దాదాపు ఒక నెలరోజులు ఐరోపాలో పర్యటించి భారత ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ రేపుఉదయం 8.45 నిమిషాలకు ఢిల్లీకి తిరిగి వస్తున్నారు.

శ్రీ దేశాయ్ నేడు పశ్చిమ జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ నుంచి స్వదేశానికి బయలుదేరుతున్నారు. ఆయన గ్రీస్, అమెరిస్ కెనడా, ట్రినిడాడ్, వెనిజులా, బ్రెజిల్, ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీలు సందర్శించారు.

రంగూన్‌లో చైనా దౌత్య సిబ్బందిపై దౌర్జన్యం

బర్మా యువకునికి మూడు నెలల శిక్ష

రంగూన్, అక్టోబర్ 5— చైనా రాయబార కార్యాలయంలో ప్రవేశించి దౌత్య సిబ్బంది సభ్యుని గాయపరచిన నేరానికి బర్మా యువకునికి మూడు నెలల శిక్ష విధించడం జరిగింది.

అయితే రేపు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో 38 రోజులపాటు నిర్బంధంలో వుండడం వల్ల శిక్ష విధించడం చినిది.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు రద్దుసమస్య

అధిష్ఠానవర్గం సభ్యులతో శ్రీ కామరాజ్ చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 4— పశ్చిమబెంగాల్ కాంగ్రెసు కమిటీ స్థానంలో అడ్‌హాక్ కమిటీని ఏర్పాటుచేసే విషయమై తుదినిర్ణయానికి రావడానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ తన కృషిని నేడుకూడా కొనసాగించారు.

శ్రీ కామరాజ్ నేడు శ్రీ పి. వి. రావన్, శ్రీ జగజీవన్‌రాంలతో విడివిడిగా చర్చలు జరిపారు.

పశ్చిమ బెంగాల్‌లో అడ్‌హాక్ కమిటి ఏర్పాటుపై వర్కింగ్ కమిటి సమావేశానికి ముందుగా అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని సాధించడానికి శ్రీ కామరాజ్ కృషి చేస్తున్నట్టు శ్రీకామరాజ్ పత్రికల వారితో చెప్పారు.

గత రాత్రి శ్రీ అతుల్యఘోష్‌తో కూడా శ్రీకామరాజ్ సుదీర్ఘమైన చర్చలు జరిపారు. అడ్‌హాక్ కమిటీ ప్రతిపాదనను శ్రీ ఘోష్ గట్టిగా వ్యతిరేకించినట్టు తెలుస్తున్నది.

ఏ రాష్ట్రంలో నైనా అడ్‌హాక్ కమిటి ఏర్పాటు చేయాలని వర్కింగ్ కమిటీ ఎవరైనా సూచించవచ్చునని శ్రీ కామరాజ్ పత్రికల వారితో చెప్పారు.

బెంగాల్‌లో అడ్‌హాక్ కమిటీ ఏర్పాటుకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ కూడా సుముఖంగా వున్నట్టు తెలుస్తున్నది.

పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ పరిస్థితి గందరగోళంగా వున్నప్పుడ్యా ఈ సమస్యను కాంగ్రెసు అధ్యక్షుడు జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు.

అక్టోబరు అరవ తేదీన శ్రీ మురార్జీ ఢిల్లీయ వ్యక్తిగా తిరిగివచ్చిన తర్వాత అయనతో ఈ సమస్యను గురించి శ్రీ కామరాజ్ సంప్రతించవచ్చు.

"సంక్షోభం ప్రస్తుతం తొలగినట్టే"

ఫ్రంట్ వర్గాల భావన

కలకత్తా, అక్టోబర్ 4— పశ్చిమ బెంగాల్ యునైటెడ్ ఫ్రంట్ మంత్రివర్గంలో ఏర్పడిన సంక్షోభం ప్రస్తుతం తొలగినట్టు తాము గట్టిగా విశ్వసిస్తున్నామని ఫ్రంట్ వర్గాలవారు నేటి రాత్రి తెలియజేశారు.

రేపు జరిగే డిప్టీ ఇంజనీర్ల సమావేశానికి డాక్టర్ రాయ్ కూడా హాజరవుతారు.

"రాజ భరణాలు రద్దుకావలసిందే"

అతుల్యఘోష్ స్పష్టీకరణ

జయపూర్, అక్టోబర్ 5—మాజీ సంస్థానాధీశుల రాజభరణాలకు సంబంధించి ఎఐసిసి తీర్మానాన్ని అమలు జరపాలనే విషయంపై తనకెట్టి సందేహాలు లేవని పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు నాయకుడు శ్రీ అతుల్య ఘోష్ నేడిక్కడ అన్నారు.

రాజస్థాన్ ప్రభుత్వం ముగ్గురు మాజీ సంస్థానాధీశులకు ఉచితంగా నీరు, విద్యుత్ శక్తి సరఫరాచేయడం అనేసందర్భంలో శ్రీ ఘోష్ ఇలాగన్నారు. ప్రభుత్వాన్ని అభినందించారు.

బ్యాంకులను జాతీయం చేయడాన్ని గురించి మీ అభిప్రాయం మీటన్న ప్రశ్నకు సమాధానంగా ఎ.ఐ.సి.సి బ్యాంకులపై సామాజిక నియంత్రణ వుండాలని తీర్మానించిన్నట్టు అయన చెప్పారు. ప్రభుత్వ యాజమాన్యం మీద జాతీయం చేసినందువలన కలిగే సత్ఫలితాలన్నీ దీనివల్ల కలుగుతాయని అయన అన్నారు. జాతీయం చేయడానికి అది ఒకమెట్టు అని అయనఅన్నారు.

ప్రధాని ఇందిరతో నాగ ప్రతినిధివర్గం చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 5— శ్రీ మేఘాలయ నాయకత్వాన అస్సాం నాగ ప్రతినిధివర్గంవారు నేడు సాయంత్రం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో నాగభూమి సమస్యపై 40 నిమిషాలపాటు చర్చలు జరిపారు.

వీరు తిరిగి చర్చలు జరపవలసివున్నది.

ఈ సమావేశానికి తేదీని ఇంకా నిర్ణయించవలసి వున్నది. ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ తూర్పు యూరోపియన్ దేశాలలో పర్యటించి తిరిగి వచ్చిన తర్వాత జరగవచ్చు.

గ్రామ అస్వస్థతకు చింతించి ఇంకా కోలుకోలేదు.

పాకిస్తాన్ విజ్ఞప్తికి మాస్కో తిరస్కృతి

ఆయుధ సహాయంపై అయూబ్ కృషి వైఫల్యం

న్యూఢిల్లీ, అక్టోబర్ 5— తమకు అయుధాలు సరఫరా చేయవలసిందిగా ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ చేసిన విజ్ఞప్తిని సోవియట్ యూనియన్ త్రోసి పుచ్చినట్టు తెలుస్తున్నది.

అయూబ్‌ఖాన్ మాస్కోనుంచి రావల్పిండి తిరిగివచ్చిన కొద్దిగంటలలో పాకిస్తాన్ రేడియో చేసిన ప్రసారంలో ఈ విషయం స్పష్టమైనది.

రష్యానుంచి అయుధాలను సేకరించడంలో అయూబ్ వైఫల్యాన్ని కప్పిపుచ్చడానికి పాకిస్తాన్ రేడియో చాలా కృషిచేసినట్టు కానవచ్చింది.

"సోవియట్ యూనియన్ నుంచి ఒప్పందాన్ని పొందడంలో అయూబ్ విఫలీకృతులైనారు. పాకిస్తాన్ తనకుతాను జీవించుకొనగలదు" అని పాకిస్తాన్ రేడియో పేర్కొన్నది.

పొరుగు దేశంపై దురాక్రమణ జరిపే ఉద్దేశం పాకిస్తాన్‌కు లేదని, దాడిని ఎదుర్కొనడానికి తగినట్టుగా రక్షణ వ్యవస్థను పటిష్టం చేసుకొనవలసివున్నదని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ వుపన్యసించాడు.

పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెసు పార్టి కార్యకలాపాలు

ప్రోత్సాహకరంగానే వున్నట్టు అతుల్యఘోష్ వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 5— కాంగ్రెసేతర రాష్ట్రాలలో కాంగ్రెసు పార్టీ కార్యకలాపాలతో పోల్చి చూసినప్పుడు, పశ్చిమ బెంగాల్ ఏ.ఐ.సి.సి. నిర్వహిస్తున్న కృషి బాగా ప్రోత్సాహకరంగా వున్నదని ఎ.ఐ.సి.సి. కోశాధికారి అతుల్యఘోష్ నేడిక్కడ చెప్పారు.

తన రాజస్థాన్ పర్యటనను లక్ష్యించుకొని నేడిక్కడకు శ్రీ ఘోష్ వచ్చారు కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజ్‌కు ప్రానిన నోట్‌లో ఏ ఇతర రాష్ట్రంలోను అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు సూచన రాలేదని అన్నారు.

అలాంటప్పుడు పశ్చిమ బెంగాల్‌లోనే ఇలా ఎందుకు జరగాలని. దీనికి కారణమేమిటని అయన ప్రశ్నించారు.

శ్రీ ఘోష్ ఈ నోటు నేడు బయట పెట్టారు. దీనిలో అయన పశ్చిమ బెంగాల్‌లో పార్టి స్థితిని, కాంగ్రెసు అధికారంలో లేని ఇతర రాష్ట్రాలలోవున్న పార్టీస్థితిలో పోల్చి చూశారు.

ఏలూరులో నల్గురు విద్యార్థుల నిరసన దీక్ష

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, అక్టోబర్ 5—ఆంధ్రయూనివర్సిటీ రెస్యులేషన్స్ సవరించినందుకు నిరసనగా ఏలూరు సి ఆర్ కాలేజీకి చెందిన నలుగురు విద్యార్థులు నేటి నుంచి నిరవధికముగా నిరాహారదీక్షను ప్రారంభించారు.

నేటి రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌కు ఇక్కడికి అందిన వార్తల ప్రకారం శ్రీకాకుళం, బొబ్బిలి, గుడివాడ, తెనాలి, విజయనగరం మరికొన్ని పట్టణాలలో విద్యార్థుల సమ్మె కొనసాగుతున్నది.

బొబ్బిలి కళాశాలకు చెందిన 80 మంది విద్యార్థులు ఆడ మాసాల పరీక్షలకు హాజరౌతున్నారు.

గుడివాడలో కాలేజి విద్యార్థుల సమ్మె

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ అక్టోబరు 5— ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంతం విద్యార్థి కార్యాచరణ సమితి అదేశానుసారం మోటిఫైడ్ న్యూ రెస్యులేషన్స్ రద్దును కోరుతూ స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కాలేజి విద్యార్థులు నిన్నటి నుంచి సమ్మె చేస్తున్నారు

సమ్మెను నిరవధికంగా జరపవలసి విద్యార్థులు నిర్ణయించారు.

సమ్మె ప్రశాంతంగా జరుగుతున్నది.

నూజివీడు

నూజివీడు అక్టోబరు 5— స్థానిక ధర్మ అప్పారావు కళాశాల మొదటి సంవత్సరం డిగ్రీ తరగతి విద్యార్థులు మూడవ తేదీ నుంచి సమ్మె జరుపుతున్నారు

సమ్మె ప్రశాంతంగా జరుగుతున్నదని కానగలుగుతున్నది.

విజయవాడలో విద్యార్థుల సమ్మె కొనసాగింపు

విజయవాడ, అక్టోబర్ 5— స్థానిక ఎస్.ఆర్.ఆర్ కళాశాల విద్యార్థులు నేడు కూడా సమ్మెను కొనసాగిస్తున్నారు.

బయాఫ్రా రాజధాని నైజీరియా వైపు

ఎనుగునగరంనుంచి అమెరికన్ దౌత్య సిబ్బంది తరలింపు

లాగోస్, అక్టోబర్ 5—

బియాఫ్రా రాజధాని ఎనుగు నగరం నైజీరియా ఫెడరల్ ప్రభుత్వ సైనికుల హస్తగతమైనట్టు అధికార పూర్వకంగా ప్రకటించడం జరిగింది.

కడిచిన నెల27వ తేదీ నుంచి ఎనుగు నగరంపై నైజీరియా ఫెడరల్ సైనికుల దాడి ప్రారంభమైంది. 'నీవి నీరికి, ఇంటింటికి ప్రతిమటింటవలసినదిగా' బియాఫ్రా ఎయిర్ ఫోర్సులకు విజ్ఞప్తి చేసింది. అయితే దాడి ప్రారంభం కావడంతోనే నగరంలోని పౌరులు మరికీర ప్రాంతాలకు వెళ్ళారు.

రాజధాని నగరంనుంచి బియాఫ్రా సైనికులు ఉపసంహరణను ఎత్తుగడగా పరిశీలకులు భావిస్తున్నారు.

బియాఫ్రా ప్రభుత్వ కార్యాలయాలను, రక్షణ శాఖ ప్రధాన కార్యాలయాన్ని దక్షిణ ప్రాంతానికి తరలించినట్లు తెలుస్తున్నది.

బియాఫ్రా రాజధానిలో వున్న అమెరికన్ దౌత్య సిబ్బందిని ఉపసంహరించడం జరిగింది. బియాఫ్రాలో వున్న 150మంది అమెరికన్ పౌరులు కూడా స్వదేశానికి వెళ్ళాలని అమెరికా సలహా ఇచ్చింది.

హైదరాబాద్, అక్టోబర్ 5— ఆసిగ మెట్లలో మునిసిపల్ కమ్యూనిటీ హాల్‌కు ఈ మధ్య రెవిన్యూ మంత్రి శ్రీ వి.వి. రాజు ప్రారంభోత్సవం చేశారు.

ముగ్గురు మునిసిపల్ కార్పొరేషన్ సభ్యులు శ్రీ పి. స్వామి, శ్రీ ఎన్. ఎల్లయ్య మంత్రికి స్వాగతం చెప్పారు

స్థానీయ సంస్థల అధ్యక్షులు శ్రీ ఎస్ యాదగిరి వందన సమర్పణ చేశారు.

మణిపూర్‌లో 11 వతేదీన కొత్త ప్రభుత్వం

ముఖ్యమంత్రి పదవికి శ్రీ తాంబో సింగ్ ఎన్నిక

ఇంఫాల్ అక్టోబర్ 5—శ్రీ లాంగ్‌జమ్ తాంబోసింగ్ నాయకత్వాన యునైటెడ్ లెజిస్లేచర్ పార్టీ మంత్రివర్గం 11 వ తేదీన ప్రమాణస్వీకారం చేస్తుంది.

కొత్త ముఖ్యమంత్రిపదవికి తాంబోసింగ్ ఎన్నిక

నేడిక్కడ జరిగిన యునైటెడ్ లెజిస్లేచర్ ఫ్రంట్ సమావేశంలో ముఖ్యమంత్రి పదవికి శ్రీ లాంగ్‌జమ్ తాంబో సింగ్‌ను ఎన్నుకొన్నారు.

ఫ్రంట్ ఏర్పాటుచేయనున్నకొత్త మంత్రివర్గం — నెల 11 వ తేదీన ప్రమాణ స్వీకారం చేస్తుంది.

చీఫ్ కమిషనర్‌ను కలుసుకొన్న తర్వాత శ్రీ సలాం తొంబిసింగ్ విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేరును రేపు చీఫ్‌కమిషనరుకు తెలియజేస్తామని చెప్పారు.

కొత్త ముఖ్యమంత్రిగా ఎన్నికైన అభ్యర్థి, చీఫ్ కమిషనర్ నేడు తేదీన ఢిల్లీ వెళ్ళి, తొమ్మిదవ తేదీన ఇంఫాల్ తిరిగి వస్తారు. కొత్త మంత్రివర్గం 11 వ తేదీన ప్రమాణ స్వీకారం చేస్తుంది.

అంతకుముందు, మణిపూర్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలో సంక్షోభాన్ని పరిష్కరించడంలో తాను సఫలమైనట్లు ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ మదేయన్ ప్రకటించారు తాను శాంతి పరిణామాలను గురించి కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి తెలియజేసినట్లు కూడా అయన చెప్పారు.

కాంగ్రెసు మంత్రివర్గం రాజీనామాతో రాష్ట్రంలో రెండు వారాలుగా సాగుతున్న రాజకీయ సంక్షోభం అంతమైంది.

కాంగ్రెసు నుంచి ఎనిమిది మంది శాసన సభ్యులు విడిపోయి యునైటెడ్ లెజిస్లేచర్

ఎన్నికలలో కాంగ్రెసు 18 స్థానాలలో గెలుపొందగా, ఏడుగురు ఇండిపెండెంట్ సభ్యులు కాంగ్రెసులో చేరారు. ఇద్దరు నామినేటెడ్ సభ్యులతో కూడా కలిసి అప్పట్లో శాసనసభలో కాంగ్రెసుకు తిరుగులేని మెజారిటీ (26 మంది) లభించింది.

కోళ్ల పరిశ్రమ అభివృద్ధికి సత్వరకృషి

రాష్ట్రమంత్రి కొండాలక్ష్మణ్ సూచన

అఖిలభారత సమస్యకు ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, అక్టోబరు 5— దేశంలో కోళ్ళ పరిశ్రమ అభివృద్ధికి సత్వర కృషి జరగాలని రాష్ట్ర సమాచార మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ నేడు ఉద్ఘాటించారు.

తక్కువ రకం మాంసాల నుంచి ఎక్కువగా పోటీ లేకపోయినప్పటికీ దేశంలో కోళ్ళ పరిశ్రమ అంతగా అభివృద్ధి చెందకపోవడం వల్ల ఆయన విచారం వెలిబుచ్చారు. "పోలియో యూనియన్ నుంచి ఒప్పందాన్ని పొందడంలో అయూబ్ విఫలీకృతులైనారు. పాకిస్తాన్ తనకుతాను జీవించుకొనగలదు" అని పాకిస్తాన్ రేడియో పేర్కొన్నది.

పొరుగు దేశంపై దురాక్రమణ జరిపే ఉద్దేశం పాకిస్తాన్‌కు లేదని, దాడిని ఎదుర్కొనడానికి తగినట్టుగా రక్షణ వ్యవస్థను పటిష్టం చేసుకొనవలసివున్నదని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ వుపన్యసించాడు.

ఈ గోష్ఠిని బొంబాయికి చెందిన ఔషధ సంస్థ సిరామిడ్ ఇండియా లిమిటెడ్ వ్యవసాయ శాస్త్రవిద్యాలయంతో కలసి ఏర్పాటు చేసింది.

ఈ గోష్ఠిలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 300 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు.

మూడు రోజులపాటు జరిగే ఈ సమావేశంలో కోళ్ళ తిండి, వ్యాధుల నిరోధం మొదలగు అంశాలపై 30 మంది వక్తలను సమర్పిస్తారు.

శనివారం సాయంత్రం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పి. శివారెడ్డి అంత్యోపన్యాసం మిస్తారు.

అంతర్ రాష్ట్రీయ రవాణా ఒప్పందం

అధిక రాష్ట్రాలు తగిన చర్యలు గైకొనవలసితి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, అక్టోబర్ 5— ఆంధ్ర దక్షిణ రాష్ట్రాలు-మైసూరు, మద్రాసు, కేరళ మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య జరిగిన అంతర్ రాష్ట్రీయ రవాణా ఒప్పందం. నాలుగు రాష్ట్రాలనుంచి తగిన సమాధానం లేనందున, దాదాపు అమలులోనికి రాకుండా అలాగే వుండిపోయినట్టు తెలుస్తున్నది.

ఈ రాష్ట్రాలమధ్య సుదీర్ఘ సంప్రతింపులు జరిగిన తర్వాత ప్రతి రాష్ట్రం కనీసం 200 లోనల్ పర్మిట్ హోల్డర్లను తగిలి వుండాలని ప్రతిపర్మిట్ హోల్డరు ఒక్కొక్క పర్మిట్‌కు రెండువేల రూపాయలు చెల్లించాలని ఈ ఒప్పందంలో రూపొందించారు.

మహారాష్ట్ర తన కోటాను పూర్తిచేయగా మిగిలిన రాష్ట్రాలు ఒప్పందంలో వీనపెట్టకూడా చేయలేకపోయాయి.

ఈ అయిదు రాష్ట్రాల అధికారులు ప్రస్తుత పరిస్థితిని సమీక్షించడానికి త్వరలో సమావేశం అవుతున్నట్టు అధికారపూర్వకంగా తెలియవచ్చింది.

హైదరాబాద్ నుంచి బెంగుళూరుకు సరాసరి బస్సుసర్వీసు

బెంగుళూరులో 23 న ఆంధ్ర మైసూరు అధికారుల చర్చలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, అక్టోబర్ 5 — హైదరాబాద్‌నుంచి బెంగుళూరుకు సరాసరి బస్సు సర్వీసును ఏర్పాటుచేసే ప్రతిపాదన గురించి చర్చించే నిమిత్తం ఆంధ్రప్రదేశ్, మైసూరులకు చెందిన రవాణా శాఖ అధికారులు 23 వ తేదీన బెంగుళూరులో సమావేశం కానున్నట్టు అధికారిక్యాత్ర తెలియవచ్చింది

ఆంధ్రప్రదేశ్, మైసూరు రాష్ట్రాలమధ్య రవాణా సమస్యలను కూడా ఈ సమావేశం చర్చిస్తుంది.

మద్రాసు-బెంగుళూరుల మధ్య రాకపోకలు నడిపే హక్కులను అప్పగించినందుకు బదులుగా తిరుపతి నుంచి బెంగుళూరు బస్సును నడపడానికి అనుమతికొనాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి కూడా ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుంది.

చండీఘర్ తదితర వివాదాలపై ప్రధాని మధ్యవర్తిత్వం

హరియానా తిరస్కృతి

చండీఘర్, అక్టోబర్ 4— చండీఘర్, భాక్రానంగల్, ఇతర పరిహద్దు వివాదాలపై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి మధ్యవర్తిత్వం విషయమై హోంమంత్రి శ్రీ దాదన్ చేసిన ప్రతిపాదనలను హరియానా మంత్రివర్గం నేడు తిరస్కరించింది

ఈ నిర్ణయాన్ని శ్రీ దాదన్‌కు తెలియజేయడానికి మంత్రివర్గం, ముఖ్యమంత్రి రావు వీరేంద్రసింగ్‌కు అధికారాన్నిచ్చింది. శ్రీ వీరేంద్రసింగ్ రేపు హోం మంత్రికి ఈ విషయమై వ్రాస్తారు.

హైదరాబాద్ నుంచి బెంగుళూరుకు సరాసరి బస్సుసర్వీసు

బెంగుళూరులో 23 న ఆంధ్ర మైసూరు అధికారుల చర్చలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, అక్టోబర్ 5 — హైదరాబాద్‌నుంచి బెంగుళూరుకు సరాసరి బస్సు సర్వీసును ఏర్పాటుచేసే ప్రతిపాదన గురించి చర్చించే నిమిత్తం ఆంధ్రప్రదేశ్, మైసూరులకు చెందిన రవాణా శాఖ అధికారులు 23 వ తేదీన బెంగుళూరులో సమావేశం కానున్నట్టు అధికారిక్యాత్ర తెలియవచ్చింది

ఆంధ్రప్రదేశ్, మైసూరు రాష్ట్రాలమధ్య రవాణా సమస్యలను కూడా ఈ సమావేశం చర్చిస్తుంది.

మద్రాసు-బెంగుళూరుల మధ్య రాకపోకలు నడిపే హక్కులను అప్పగించినందుకు బదులుగా తిరుపతి నుంచి బెంగుళూరు బస్సును నడపడానికి అనుమతికొనాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి కూడా ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుంది.

ధాన్య సేకరణ ధరల అసాధారణ హెచ్చింపుకు ఆర్థికశాఖ అసమ్మతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 4—

ఈ ఏడాది ప్రభుత్వం సేకరించే ధాన్యం ధరలలో ఏవిధమైన అసాధారణకు హెచ్చింపు జరిగినా కేంద్ర ఆర్థిక మంత్రిత

ఉత్తర వియత్నాంపై దాడుల విరమణ

శాంతిస్థాపనకు దోహదకరమని నార్వే విదేశాంగశాఖ మంత్రి సూచన

న్యూయార్క్, అక్టోబర్ 5 —

ఉత్తర వియత్నాంపై విమాన దాడులను అమెరికా విరమించాలని నార్వే విదేశాంగ మంత్రి నిన్న సమితి జనరల్ అసెంబ్లీలో ప్రసంగిస్తూ సూచించారు

మలేసియా రక్షణ అవసరాలు

మందుగుండు సామగ్రి ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రయత్నాలు

కౌలాలంపూర్ అక్టోబర్ 5 — నీట్టరీ లాండ్ ఎగుమతి అర్మనీ పెట్టుబడిదార్ల సహకారంతో మలేసియా మందుగుండు సామగ్రిని స్వదేశంలోనే ఉత్పత్తి చేసుకోనగలదు.

ప్రస్తుతం మలేసియాలో ఏర్పరచబడగల మందుగుండు సామగ్రి కర్మాగారం నిన్న అయుధాలకు అవసరమైన ప్రేలుడు పదార్థాలను మాత్రమే ఉత్పత్తి చేస్తుంది.

అయుధ సామగ్రి ఉత్పత్తి మలేసియా ఇప్పట్లో వంతరించడం లేదు.

స్వీట్జర్లాండ్ ఎగుమతి జర్మనీ సహకారంతో ఏర్పరచి మందుగుండు సామగ్రి కర్మాగారంలో మలేసియా ప్రభుత్వం 40 శాతం వాటాలను కలిగి ఉంటుంది.

"ఫ్రంట్ ప్రభుత్వం మరికొంతకాలం మనగలదు"

ఎస్. ఎ. డాంగే విశ్వాసం

కలకత్తా, అక్టోబర్ 5 — పశ్చిమ బెంగాల్లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కనీసం కొంతకాలం మనగలదని కమ్యూనిస్టు పార్టీ వైస్ చైర్మన్ శ్రీ ఎస్. ఎ. డాంగే ఇక్కడ చెప్పారు.

రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి గురించి స్వయంగా తెలుసుకొనడానికి శ్రీ డాంగే, శ్రీ జ్యోతిబసు గిప్తాలు గత ఆదివారం ఢిల్లీ నుంచి ఇక్కడకు వచ్చారు. వచ్చిన వెంటనే కొన్ని పార్టీ పెక్షకేరియట్ సభ్యులతో మూడు గంటలపాటు చర్చలు జరిపారు.

ఢిల్లీ వెళ్ళడానికి ముందు అయన వర్తమానం వారితో మాట్లాడుతూ రైతులు, కూలీల పరిశ్రమలను సంఘటితపరచడం వంటి యునైటెడ్ ఫ్రంట్ కనీస కార్యక్రమం పూర్తిగా వెంటనే అమలుపరచే కృషి చేయగలదని అన్నారు.

పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలో సంక్షోభాన్ని పరిష్కరించడం ద్వారా ప్రజల ప్రాథమికావసరాలను తీర్చడానికి కృషి చేయగలమని అయన అన్నారు. ఈ లక్ష్య సాధనకు కేంద్రప్రభుత్వంతో పోరాడాల్సి వస్తుందని అయన అన్నారు.

యుగోస్లావియాలో

గతవారం మరణించిన ఎస్టోనియా విద్యార్థుల స్మారకార్థం సినిమాలో కామెడీ వెర్రి పిచ్చి శ్రేష్ఠాన్ని ప్రదర్శనాలని లండన్‌లో ఒక ప్రతిపాదన చేయబడింది

వర్గీకృత ప్రకటనలు

ప్రకటన

ఇందుమూలముగా తెలియపర్చిన మేమనగా మా వియోగంగు నుండి మాలిరాం రాంజిలాల్ అండ్ బ్రదర్స్ వారు ది 13.3.1964 తారీఖున కొత్తగూడెం పెద్దబజారులో పెంకిటిల్లు నెం 6-53/1 లలో ఇల్లందు తాలూకాలో పైన తెల్పిన తారీఖున రిజిస్ట్రేషన్ చేయబడినది అటి ఇల్లును అమ్మడానికి మూసుకున్నారు. కావున నాకు తెలియకుండా యెవరైన కొన్నయెడల వారి నిష్టమిగలదు లా ప్రకారముగా పైయిల్లు మాలిరాం రాంజిలాల్ అండ్ బ్రదర్స్ వారిది. ఒకవేళ ఎవరైన కొన్నయెడల కిలవ్ క్రానూన్ కార్యాయి చేయగలము. ఇట్లు

రాంజిలాల్ అగర్వాల్.

అమ్మకము - ప్రకటన

ఇందుమూలముగా తెలియపర్చినది ఏమనగా ఈ దిగువ పేర్కొన్న కార్యాలయంలో అధునాతనమైన టక్కని అద్దముతో అమర్చబడిన 'వుడెన్ షో కేసీ" ఒకటి బట్టల ప్రదర్శనకై ఉపయోగపడుటకు అమ్మకానికై సిద్ధముగా ఉన్నది అవసరమని తలచినవారు ఈ క్రింది అధికారిని కార్యాలయం పనిచేయు ఏ రోజునైనా సంప్రదించవచ్చు మరియు అమ్మ తెల్పిన వస్తువు స్వదర్శనము నిమిత్త ఈ కార్యాలయముందు కార్యాలయం పనిచేయు రోజులలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వుంచబడును. ఇట్లు,

శ్రీ దాబుజీరావు, బి ఎ యల్ యల్ బి
ప్రభుత్వోద్యోగుల వినిమయదారుల
సహకార సంఘం
ముక్తకజాహిర్ కర్దు, హైదరాబాద్ (ఆం ప్ర)
(రెండవ కంట్రోలరీ ఆఫీసు ఎదురుగా)

విమానదాడుల విరమణ ఇతిపాదనపట్ల హనోయి వైఖరితో కనీసం తగు లెకుండా అమెరికా స్వయంగా చొరవతో నిర్ణయం గైకొనాలని అయన అన్నారు.

'సంప్రతింపులు ప్రారంభంకావడానికి తొలివర్యగా అమెరికా విమాన దాడులను నిలిపివేయాలని అయన అన్నారు.

విమాన దాడులను నిలిపివేసిన వెంటనే సంప్రతింపులకు సిద్ధంగా వున్నట్లు ఉత్తర వియత్నాం ప్రకటించడం అన్ని విధాల సముచితంగా వుండగలదని, ఉత్తర వియత్నాం అటి అభిప్రాయాన్ని వ్యక్తపరచకపోయినప్పటికి అమెరికా విమాన దాడులను నిలిపివేయాలని అయన అన్నారు.

అమెరికా తర్క, సంప్రతింపులు ప్రారంభం కావడానికి తోడ్పడగలదని నార్వే విదేశాంగ మంత్రి జాన్ లింగ్ అన్నారు.

దక్షిణ వియత్నాం సమస్యను కూడా సంప్రతింపుల ద్వారా పరిష్కరించాలని అయన సూచించారు. బలప్రయోగంతో ఇతర దేశాల భూభాగం అక్రమణను గుర్తించరాదని అయన అన్నారు.

ఉ థాంట్ కృషి

వియత్నాంలో శాంతిస్థాపనకు తాను చేస్తున్న కృషికి పోప్ పాల్ శాంతి విజ్ఞప్తి మరింత చేయూతనివ్వగలదని సమితి కార్యదర్శి ఉ థాంట్ పేర్కొన్నారు.

వియత్నాంలో శాంతి పునరుద్ధరణకు పోప్ పాల్ ఇటీవల చేసిన విజ్ఞప్తికి ఉ థాంట్ దిక్కారాదాలు తెలిపారు

ఎనిమిది విమానాల కూల్చివేత

ఉత్తర వియత్నాంలో కనీసం ఎనిమిది అమెరికన్ విమానాలను కూల్చివేసినట్లు హనోయి అధికార వార్తా సంస్థ ప్రకటించింది.

మొత్తం 2 865 విమానాలను ఉత్తర వియత్నాం ఇప్పటికి కూల్చివేసినట్లుకూడా ఆ వార్తా సంస్థ పేర్కొంటోంది.

ఓహార్‌లో క్షామపరిస్థితి రద్దు

నవంబర్ 15 న రాష్ట్రప్రభుత్వం ప్రకటన చేయగలదట

పాట్నా, అక్టోబర్ 5 — బీహార్ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో ఈ సంవత్సరం వర్షపాతం సరిగానే ఉన్నందున ఇంతకు క్రితం ప్రకటించబడిన క్షామపరిస్థితి రద్దయినట్లు నవంబరు 15 తేదీన బీహార్ ప్రభుత్వం ప్రకటిస్తుంది.

బీహార్ ఆహార మంత్రి శ్రీ కపిలదేవ్ సింగ్ వేరు పత్రికా ప్రతినిధులకు ఈ సమాచారాన్ని తెలిపారు. నవంబరు 15 వ తేదీ నుంచి దుర్భిక్ష రాష్ట్రాలుగా ప్రారంభించిన వ హాయక చర్యలన్నీ ఆపివేయబడతాయని అయన సూచించారు. వరద దెబ్బతిన్న ప్రాంతాలలో మాత్రం సహాయక చర్యలు అవసరమైనంతవరకు

వరదలవల్ల నష్టం

ఈ సంవత్సరం బీహార్‌లో సంభవించిన వరదలవల్ల తొమ్మిదిజిల్లాలలో అయిదులక్షల 73వేల ఎకరాలలో ఎంతలు దెబ్బతిన్నాయి బీహార్ రాష్ట్రంలోని మొత్తం జిల్లాలలో 17. బీహార్ వ్యవసాయ మంత్రి ఈ సమాచారాన్ని ఎత్తిన ప్రతినిధులకు తెలిపారు.

వరద దెబ్బతిన్న ప్రాంతాలలో సుమారు ఇరవై లక్షల టన్నుల ధాన్యాన్ని సరఫరా చేయడానికి రాష్ట్రప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నదని అయన చెప్పారు

మైసూర్ రాష్ట్రానికి ఆహారధాన్యాల కొరత

1970-71 వరకు రెండు లక్షల టన్నులు ఉండగలదని అంచనా

బెంగుళూర్, అక్టోబర్ 5 — నీటి వనరులని రకరకాల పనులకు వినియోగించుకొని అధునాతన వ్యవసాయ పద్ధతులను అనుసరించినా 1970-71 వరకు మైసూరు రాష్ట్రానికి రెండు లక్షల టన్నుల ఆహార ధాన్యాల కొరత ఏర్పడగల అవకాశం ఉన్నది.

భారత సాంఘిక, ఆర్థిక ఎకనామిక సంస్థ ఈ అంశాన్ని తెలియచేసింది.

మైసూరు రాష్ట్రానికి సన్న ధాన్యాల కొరత 420 వేల టన్నులున్నది. కాయధాన్యాల విషయంలో 248 వేల టన్నుల మిగులున్నది. ప్రజలకు పోషక ఆహారాన్ని సమకూర్చడానికై ఈ సంస్థ సన్న ధాన్యాల వేస్యం క్రింద ఉన్నటూ రాగాన్ని కొంత కాయధాన్యాల వేస్యానికి మార్చాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

వ్యవసాయాభివృద్ధికి సమగ్రమైన చర్యలు

ఇండియా గైకొంటున్నట్టు అమెరికా విదేశ సహాయ సంస్థ అధిపతి వివరణ

ఆహార సమస్య పరిష్కారం అసాధ్యమనే విమర్శల ఖండన

న్యూయార్క్, అక్టోబర్ — 5

ఇండియా వ్యవసాయ రంగం "అభివృద్ధి పథం' లో వున్నదని, జనభా పెరుగుదల నిరోధానికి శక్తివంతమైన నాయకత్వం తీసుకొని సాగిస్తున్నదని అమెరికా విదేశ సహాయసంస్థ అధిపతి విలియమ్ గౌడ్ వివరించారు.

ఇటువ వమాదాన్ని ఇండియా ఎన్నటికి ఎదుర్కొనవలసి వుంటుంది. జనభా పెరుగుదల హెచ్చుగావున్నదని వస్తున్న విమర్శలను అయన త్రోసిపుచ్చారు. ఇండియా విధానాలను అయన గట్టిగా సమర్థించారు.

"క్షామం 1975" అనే పుస్తకంలో ఇండియా విధానాలను విమర్శించడం జరిగింది. ఈ పుస్తకాన్ని రచించిన విలియం పాడ్ పెడకోలు ఆసియా ఆహార సమస్యను గురించి వివరిస్తూ, ఆ సమస్యను పరిష్కరించడం అసాధ్యమనే అభిప్రాయాన్ని వ్యక్తపరచారు.

విలియమ్ గౌడ్ ఈ విమర్శను సవాల్ చేస్తూ ఇండియా విధానాలు సక్రమయినవని వివరించారు.

ఈ సమస్యా పరిష్కారానికి కృషి చేసేందుకు సమయం మించిపోలేదు అన్నది ఎదిహేను సంవత్సరాలలో తలఎత్తే ఆహారసమస్యను దృష్టిలో వుంచుకొని ఇప్పటి నుంచే ఎత్తకాలను సిద్ధంచేసుకొన్నవకింలో ఆహార సమస్యను ఓడియంతంగా పరిష్కరించడం సాధ్యపడగలదు" అని అయన స్పష్టపరచారు.

దూరప్రాచ్య అమెరికా వాణిజ్య, పరిశ్రమల మండలి అధ్యక్షుడు ఆసియా సమస్యల ఎక్కువం చర్చించడానికి ఏర్పాటు చేసిన వార్షిక సమావేశంలో అయన ప్రసంగిస్తూ, పెద్ద స్థాయిలతో తాను ఏకీభవించలేనని అన్నారు.

ముప్పైఏళ్ళ దూరా అవలంబించవలసి భారీ ప్రణాళికలను వ్యవసాయ రంగంలో ఇండియా ఇప్పుడు కొనసాగిస్తున్నదని అయన ఎత్తిచూపారు

ఎరువుల ఫ్యాక్టరీల నిర్మాణానికి ఇండియా ప్రభుత్వం ప్రైవేటు రంగానికి అనుమతి ఇచ్చింది. అయితే మనం ఆశించినంత త్వరితగతిన ఈ పనులు చేయలేకపోయాం" అని అయన అన్నారు.

జనభా పెరుగుదల నిరోధానికి తీవ్ర చర్యలు గైకొనడం జరుగుతున్నదని అయన అన్నారు.

'క్షామ ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి ఇండియాకు పూర్తి సహాయం చేయడానికి మేము సిద్ధంగా వున్నాము" అని అయన అన్నారు.

లాటిన్ అమెరికా దేశాలకు ఆయుధాలు

ఫ్రాన్సుతో సంప్రతింపులు

న్యూయార్క్, అక్టోబర్ 5 — రెండు లాటిన్ అమెరికా దేశాలు అమెరికా అత్యంత రాలను లెక్కచేయకుండా ఫ్రాన్సు నుంచి అధునిక అయుధ సామగ్రిని కొనుక్కోనడానికి ప్రయత్నిస్తున్నాయని న్యూయార్క్ టైమ్స్ వత్రిక పేర్కొన్నది.

పెరూ 12 మిరేజ్, ఫైటర్ బాంబర్లను అర్జెంటీనా 50 టాంకులను ఫ్రాన్సునుంచి కొనడానికి సంప్రతింపులు జరుపుతున్నాయి.

పాక్ ప్రెసిడెంట్ రష్యా యాత్ర

ఆయుధ సహాయానికి మాస్కో తిరస్కృతి

పిండెరోపాలి (రష్యా), అక్టోబర్ 5 — పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ రష్యా పర్యటనకు కార్యక్రమం సమాప్తమయింది. రక్షణ నాయకులు పాకిస్తాన్‌కు ఇతోధికంగా ఆర్థికసహాయం చేయగలమని హామీ ఇచ్చారు.

ఇండియాకు రష్యా ఆయుధసహాయం తగ్గించాలని లేదా పాకిస్తాన్‌కు కూడా రష్యా ఆయుధ సహాయం చేయాలని పాక్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ రష్యా నాయకులను కోరినట్టు తెలుస్తున్నది. అయితే ఈ అభ్యర్థనను రష్యా నాయకులు త్రోసిపుచ్చారు.

ఆయుధ సహాయం విషయంలో ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ప్రయత్నాలు విఫలమైనవి.

పాకిస్తాన్ ప్రెసిడెంట్‌కు పోడ్గోర్నీ ఉపప్రధాని వ్లాడిమిర్ నొవికొవ్ విందు ఇచ్చారు.

ఇండియాకు కొత్త నేపాల్ రాయబారి

శ్రీ సింఘా ఢిల్లీ అగమనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 5 — ఇండియాలో నేపాల్ రాయబారిగా నియమితులైన శ్రీ కె ఎన్. సింఘా నిన్న అక్కడికి మంచి ఇక్కడకు వచ్చారు.

విదేశాంగ శాఖ అధికారులు దౌత్యోద్యోగులు, భారతీయ నేపాల్ యువకమైత్రీసంఘం పక్షాలు విమానాశ్రయంవద్ద శ్రీ సింఘాకు స్వాగతం చెప్పారు.

ఛోలాపద్ద మరణించిన భారత సైనికుల మృతదేహాలు

గాంగ్‌టక్, అక్టోబర్ 5 — ఛోలాపద్ద అక్టోబర్ మొదటి తేదీన జరిగిన సంఘర్షణలో మరణించిన అయిదుగురు భారతీయ సైనికుల శవాలను చైనీయులు భారత సైనికులకు నిన్న అప్పగించారు.

సింహళంనుంచి విరివిగా దొంగ దిగుమతులు

ధాన్యం, వక్కలు వగైరాలు వస్తున్నాయట

కొలంబో, అక్టోబర్ 5 —

ఇండియాకు అనేక వస్తువులను దొంగరవాణా ద్వారా చేరవేస్తున్నట్టు సింహళం పత్రికలు కొద్ది రోజులుగా వార్తలు ప్రకటిస్తున్నాయి.

నాలుగు ప్రముఖ ఇంగ్లీషు దిన పత్రికలు నిన్న, నేడు నాలుగు రకాల వార్తలను దొంగ రవాణా గురించి ప్రకటించాయి

ఇండియాకు దొంగరవాణా అవుతున్న వాటిలో ధాన్యం కూడా వున్నది

సింహళ ప్రభుత్వం విధించిన ధరకంటె హెచ్చు ధరకు ధాన్యం కొనగోలు చేసి ఇండియాకు దొంగరవాణా చేస్తున్నట్టు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ పోలీసు కేంద్రాలకు హెచ్చరిక పంపారని. దొంగ రవాణా ముఠా సభ్యులపై అక్రమ రీతిలో వ్యవహరించాలని అయన అదేశించారని "వన్" పత్రిక ఒకు వెలడించింది.

వక్కలు కూడా సింహళం నుంచి ఇండియాకు దొంగ రవాణా అవుతున్నా యని కొన్ని పత్రికలు ప్రకటించాయి పాల ఉత్పత్తులు కూడా ఇండియాకు దొంగ రవాణా అవుతున్న వాటిలో వున్నాయి

పుదుచ్చేరి అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ కొత్త నాయకుని ఎన్నిక

అక్రమంగా జరిగిన సమావేశం నిర్ణయాన్ని గురించబోనని ముఖ్యమంత్రి మరికార్ ప్రకటన

మద్రాసు, అక్టోబర్ 5 — పుదుచ్చేరి శాసనసభ కాంగ్రెసు పార్టీ నేడు సమావేశమైంది.

ప్రస్తుతం ఇక్కడ వున్న పుదుచ్చేరి ముఖ్య మంత్రి శ్రీ పరూక్ మరికార్ ఏ. టి. ఐ విలేకరితో మాటాడుతూ నిన్న జరిగిన పుదుచ్చేరి కాంగ్రెసు శాసనసభా పార్టీ శ్రీ వి. వెంకట సుబ్బారెడ్డియార్‌ను నాయకునిగా ఎన్నుకున్నట్టు తనకు తెలియజేసినందని అన్నారు, ఒకవేళ ఈ వార్త నిజమైతే అది కాంగ్రెసు అధిష్ఠాన వర్గాన్ని అడ్డు తెలిపి అదేశాలను ధిక్కరించినట్టు కాగలదని అయన అన్నారు.

మూడవ తేదీన తాను ఢిల్లీలో కాంగ్రెసు అధ్యక్షులు కలుసుకున్నప్పుడు పుదుచ్చేరి శాసన సభా కాంగ్రెసుపార్టీ నాయకుని ఎన్నిక సమస్య ఈనెల రెండవ వారంలో శ్రీ కామరాజ్ మద్రాసు వచ్చినప్పుడు పరిశీలించబడగలదని తనకు తెలియజేయబడిందని శ్రీ మరికార్ అన్నారు. తనను గతవారం మద్రాసులో కలుసుకున్న పుదుచ్చేరి కాంగ్రెసు శాసనసభ్యులకు ఈ విషయాన్ని చెప్పినట్టు శ్రీ కామరాజ్ తనకు తెలియజేశారని అయన అన్నారు.

శాసనసభా పార్టీ నాయకునిగా తాను లేవనెత్తిన పార్టీ సమావేశం జరగడానికి తాను అనుమతించలేదని శ్రీ మరికార్ అన్నారు అటువంటి సమావేశం జరగవలసిన అవసరంకూడా లేదని అయన అన్నారు. కొంతకాలం క్రితం జరిగిన సమావేశం అక్రమమైనదని అందువేత ఆ సమావేశంలో చేసిన నిర్ణయానికి తాను గాని తన అనుయాయులుగాని బద్ధులం కామని శ్రీ మరికార్ అన్నారు.

పాక్ ప్రెసిడెంట్ రష్యా యాత్ర

ఆయుధ సహాయానికి మాస్కో తిరస్కృతి

పిండెరోపాలి (రష్యా), అక్టోబర్ 5 — పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ రష్యా పర్యటనకు కార్యక్రమం సమాప్తమయింది. రక్షణ నాయకులు పాకిస్తాన్‌కు ఇతోధికంగా ఆర్థికసహాయం చేయగలమని హామీ ఇచ్చారు.

ఇండియాకు రష్యా ఆయుధసహాయం తగ్గించాలని లేదా పాకిస్తాన్‌కు కూడా రష్యా ఆయుధ సహాయం చేయాలని పాక్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ రష్యా నాయకులను కోరినట్టు తెలుస్తున్నది. అయితే ఈ అభ్యర్థనను రష్యా నాయకులు త్రోసిపుచ్చారు.

ఆయుధ సహాయం విషయంలో ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ప్రయత్నాలు విఫలమైనవి.

పాకిస్తాన్ ప్రెసిడెంట్‌కు పోడ్గోర్నీ ఉపప్రధాని వ్లాడిమిర్ నొవికొవ్ విందు ఇచ్చారు.

ఇండియాకు కొత్త నేపాల్ రాయబారి

శ్రీ సింఘా ఢిల్లీ అగమనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 5 — ఇండియాలో నేపాల్ రాయబారిగా నియమితులైన శ్రీ కె ఎన్. సింఘా నిన్న అక్కడికి మంచి ఇక్కడకు వచ్చారు.

విదేశాంగ శాఖ అధికారులు దౌత్యోద్యోగులు, భారతీయ నేపాల్ యువకమైత్రీసంఘం పక్షాలు విమానాశ్రయంవద్ద శ్రీ సింఘాకు స్వాగతం చెప్పారు.

ఛోలాపద్ద మరణించిన భారత సైనికుల మృతదేహాలు

గాంగ్‌టక్, అక్టోబర్ 5 — ఛోలాపద్ద అక్టోబర్ మొదటి తేదీన జరిగిన సంఘర్షణలో మరణించిన అయిదుగురు భారతీయ సైనికుల శవాలను చైనీయులు భారత సైనికులకు నిన్న, అప్పగించారు.

దిబ్రూఘర్‌లో ధాన్యం దోపిడి

దిబ్రూఘర్, అక్టోబర్ 5 — దిబ్రూఘర్ పట్టణంలో ఏర్పరచిన అహార పరిస్థితికి విరుద్ధంగా హరాల్ జరిగిన సందర్భంలో కొపోద్రిక్తులైన ప్రజలు షాపులో అక్రమంగా విల్వచేసిన బియ్యం బస్తాలను లూటీచేసి ప్రజలకు చౌక ధరలకు అమ్మారు. హర్తాల్ సందర్భంగా షాపులు మార్కెట్లు, విద్యా సంస్థలు మూసివేశారు.

విద్యార్థులు చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని హర్తాల్ జరుపబడింది.

ప్రారంభంలో దిబ్రూఘర్ మెడికల్ కాలేజీకి చెందిన 500 మంది విద్యార్థులు హాస్టల్‌లో రెండు పూటల భోజనం లభించనందుకు నిరసనగా ప్రదర్శన జరిపారు.

రోడ్ తర్కలకు దిగినందున ఈ సందర్భంలో అయిదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వారిలో ఒక విద్యార్థి కూడ ఉన్నారు.

పోలీసులు పట్టణంలో కవాతు కొనసాగిస్తున్నారు.

లాఖింపూర్ జిల్లా డిప్యూటీ కమిషనర్ గౌహతిలోని పి. టి. ఐ విలేకరికి ఫోనుచేసి దోపిడి చేయబడింది కేవలం రెండు బస్తాల బియ్యం మాత్రమేనని తెలియజేశారు.

పుదుచ్చేరి అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ కొత్త నాయకుని ఎన్నిక

అక్రమంగా జరిగిన సమావేశం నిర్ణయాన్ని గురించబోనని ముఖ్యమంత్రి మరికార్ ప్రకటన

మద్రాసు, అక్టోబర్ 5 — పుదుచ్చేరి శాసనసభ కాంగ్రెసు పార్టీ నేడు సమావేశమైంది.

ప్రస్తుతం ఇక్కడ వున్న పుదుచ్చేరి ముఖ్య మంత్రి శ్రీ పరూక్ మరికార్ ఏ. టి. ఐ విలేకరితో మాటాడుతూ నిన్న జరిగిన పుదుచ్చేరి కాంగ్రెసు శాసనసభా పార్టీ శ్రీ వి. వెంకట సుబ్బారెడ్డియార్‌ను నాయకునిగా ఎన్నుకున్నట్టు తనకు తెలియజేసినందని అన్నారు, ఒకవేళ ఈ వార్త నిజమైతే అది కాంగ్రెసు అధిష్ఠాన వర్గాన్ని అడ్డు తెలిపి అదేశాలను ధిక్కరించినట్టు కాగలదని అయన అన్నారు.

మూడవ తేదీన తాను ఢిల్లీలో కాంగ్రెసు అధ్యక్షులు కలుసుకున్నప్పుడు పుదుచ్చేరి శాసన సభా కాంగ్రెసుపార్టీ నాయకుని ఎన్నిక సమస్య ఈనెల రెండవ వారంలో శ్రీ కామరాజ్ మద్రాసు వచ్చినప్పుడు పరిశీలించబడగలదని తనకు తెలియజేయబడిందని శ్రీ మరికార్ అన్నారు. తనను గతవారం మద్రాసులో కలుసుకున్న పుదుచ్చేరి కాంగ్రెసు శాసనసభ్యులకు ఈ విషయాన్ని చెప్పినట్టు శ్రీ కామరాజ్ తనకు తెలియజేశారని అయన అన్నారు.

శాసనసభా పార్టీ నాయకునిగా తాను లేవనెత్తిన పార్టీ సమావేశం జరగడానికి తాను అనుమతించలేదని శ్రీ మరికార్ అన్నారు అటువంటి సమావేశం జరగవలసిన అవసరంకూడా లేదని అయన అన్నారు. కొంతకాలం క్రితం జరిగిన సమావేశం అక్రమమైనదని అందువేత ఆ సమావేశంలో చేసిన నిర్ణయానికి తాను గాని తన అనుయాయులుగాని బద్ధులం కామని శ్రీ మరికార్ అన్నారు.

దౌర్జన్య ధోరణుల అణచివేతకు చర్యలు

కాశ్మీర్ ముఖ్యమంత్రి ప్రకటన

శ్రీనగర్, అక్టోబర్ 5 — రాష్ట్రంలో దౌర్జన్య ధోరణులు తలఎత్తిన పక్షంలో వాటిని నిర్దాక్షిణ్యంగా అణచివేయడం జరుగుతుందని కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎమ్ సాదిక్ హెచ్చరించారు.

బాదిషా చౌకులో ఇద్దరిమృతికి దోహదం చేసిన కాల్పుల సంఘటన గురించి, అల్లరి తరణాలు గురించి ప్రస్తావించి ముఖ్యమంత్రి పై విధంగా అన్నారు.

రాష్ట్ర స్వతంత్ర పార్టీ కార్యవర్గ సమావేశం

పదవ తేదీన విజయవాడలో

హైదరాబాద్, అక్టోబరు 5 — ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర పార్టీ కార్యవర్గం అత్యవసర సమావేశం పదవ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు విజయవాడలో జరుగుతుందని పార్టీ అధ్యక్షుడు శ్రీ గొతు లచ్చన్న ఇక్కడ ప్రకటించారు.

భూమిశిస్తు హెచ్చింపు బిల్లును అసెంబ్లీ ఆమోదించడం వల్ల ఉత్పన్నమైన పరిస్థితి గురించి, ధాన్యసేకరణ విధానాన్ని గురించి ఈ సమావేశంలో చర్చిస్తారు

నవంబర్ ఏడవ తేదీన జరగవున్న ఆచార్య రంగా జన్మదినోత్సవ కార్యక్రమాన్ని కూడ ఈ సమావేశంలో రూపొందిస్తారు

వియత్నాం యుద్ధంలో మరణించిన గాలు పడిన అమెరికన్ సైనికుల సంఖ్య అక్టోబర్ అయిదవ తేదీవరకు 1,836 చేరిందని సైగాన్ వార్త.

మైసూరులో దసరా ఉత్సవాలు

నూతన కాంతులతో వింత సొగసులీనుతున్న పట్టణ దృశ్యం

బెంగుళూర్, అక్టోబర్ 5 — ఇంద్ర భవనమును మరపించే అసంఖ్యాకమైన కాంతి పుంజాలతో రాజప్రాసాదం, దామండీహిల్స్ ధగద్ధగాయమానంగా మెరిసిపోతూ జగజ్జనని భవళకాంతులీనుతున్న మైసూరునగరం సూనత శోభను చేకూర్చుకుని దేవలోకం వలె కనిపిస్తున్నది.

అంతర్జాతీయ విహారయాత్ర సంవత్సరాన్ని పురస్కరించుకొని మూడు సంవత్సరాల అనంతరం రాష్ట్రప్రభుత్వం ఈ సంవత్సరం దసరా ఉత్సవాలను అత్యద్భుతంగా జరపాలని నిశ్చయించింది.

మహారాజా జయచామరాజ వడయార్ పట్టపుదేవి అహాభాతుల సమక్షంలో రత్నఖచిత సింహాసనా రూఢుడై వున్న అయన గౌరవార్థం 21 పాట్ల వీరంగాలు ప్రేల్చబడ్డాయి. దీనితో మైసూరులో దసరా ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేయబడింది. తరువాత అయన 13 నిమిషాలపాటు రాజసభను (దర్బార్) ఏర్పాటుచేశారు.

తరువాత దసరా ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేయబడిన ఎగ్జిబిషన్‌ను గవర్నర్ శ్రీ టి. ఎస్. పాత్రక్ ప్రారంభోత్సవం చేశారు.

విహార యాత్రికులకు ప్రధానమైన విందాన్నిచ్చే బృందావన్ గార్డెన్స్‌ను కూడా లైట్లతో బాగా అలంకరించారు.

నగరంలో పది రోజులపాటు దసరా ఉత్సవాలు జరుగుతాయి. ఉత్సవాలు కనుగొనదగినవి కావడంవలనే జంబూసవారీ ఏనుగు అంబారీమీద మహారాజా ఊరేగింపు 13 వ తేదీ ఏర్పాటు చేయబడింది.

ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్ కార్యవర్గం

హైదరాబాద్, అక్టోబర్ 5 — హైదరాబాదు బ్రాంచి ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్‌కు ఈ క్రింది కార్యవర్గాన్ని అధ్యక్షులు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ నియమించారు.

ప్రొఫెసర్ ఎమ్ వెంకటరంగయ్య, డాక్టర్ దుర్గాబాయిదేశ్‌ముఖ్ ఆనరీ అహ్మద్ శ్రీమతి కుముదినీదేవి. అక్కినేని నాగేశ్వరరావు ఎల్. ఎన్. గుప్తా, డాక్టర్ జి. ఎస్. విద్దు ఎన్. రమేశన్. డి. సూర్యనారాయణ స్వామి, శ్రీమతి స్నేహలతా భూపాలరామ్, కె. సెపా, ఎమ్. ఎస్. శ్యామసుందర్ గారు పోతుకూచి సాంబశివరావు.

బ్రాంచి సెక్రటరీగా శ్రీ సి. వి. రామచంద్రరావును నియమించారు.

సభలు - సమావేశాలు

బస్సు ప్రయాణీకుల సంఘం

విజయవాడ అక్టోబర్ 5 — ఎర్రబస్సులో సిటీబస్సుల సంఖ్యను పెంచే విషయంలో చర్చించడానికి ఎనిమిదవ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక వెలిదండ్ల హనుమంతరావు గ్రంథాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు ప్రయాణీకుల సంఘం వారు తెలియచేశారు.

పర్వత సంఘం రజతోత్సవం

అనకాపల్లి, అక్టోబరు 5 — అనకాపల్లి పర్వత సంఘం రజతోత్సవం ఎనిమిదవ తేదీ సాయంత్రం నాలుగన్నర గంటలకు గాంధీ మార్కెట్ లోని వాణిజ్య నగర్‌లో జరుగుతుందని భారతీయ వాణిజ్య పారిశ్రామిక సంస్థ అధ్యక్షులు శ్రీ ఎల్. ఎన్. బిర్లా ప్రారంభోత్సవం చేస్తారు. వ్యవసాయ మంత్రి శ్రీ టి వి రామారావు ఈ సందర్భంలో జరిగే సభకు అధ్యక్షత వహిస్తారు.

హరిప్రసాదరాయ వర్ధంతి

గుంటూరు, అక్టోబరు 5 — స్వాతంత్ర ఆంధ్ర జ్ఞాన లలిత కళావేదత్తు ఆద్యర్యాన ఆంధ్ర నాటక పితామహ శ్రీ హరిప్రసాదరాయ 91వ వర్ధంత్యుత్సవం ఏడవ తేదీ రాత్రి 8 30 గంటలకు ఇక్కడి ఎన్ కె దండయ్య ఎంటర్ హాలులో జరుగుతుంది. పదవ "లవకుశ నాటకం ప్రదర్శిస్తారు.

కృష్ణాజిల్లా పామర్రు గ్రామ పంచాయితీకి టెండరు నోటీసు

1967.68 సంవత్సరం ఈ దిగువ సూచించిన ది. 19 10-1967 గురువారము మధ్యాహ్నం గం. 2 00 ల లగాయితు పామర్రు గ్రామపంచాయితీ ఆఫీసు భవనము నందు ఈ క్రింది పంతకము చెసినవారిచే టెండరు వేయబడిన పెండ్లు తీసుకొనబడి, అదేరోజు సాయంత్రము గం 4 30 లకు తెరవబడును పెండ్లుతో పాటు అందుకు నియమించిన ధరావతు చెల్లింది పెండ్లు దాఖలు చేయవలెను ఎలెక్ట్రికల్ పల్బులు గవర్నమెంటు అప్రూవు కంపెనీల నుండి మాత్రమే కొనవలెను మరియు, యితర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవలెను

వ నెం	వివరములు	అవసరమైనవి లీటరు	ధరావతు
1.	(a) ఎలెక్ట్రిసిటీ స్ట్రీట్ బల్బులు 40 w మామూలు పీఠితైన కుయోగించుటకు	1000	
	b యం. వి. లాంపు (మెర్క్యురీ) 80 w	3	
	మూడు పిన్నుల బల్బులు		
	—డిటో— 125 w	4	
	—డిటో— 250 w	1	25/.
	—డిటో— 400 w	1	
	c ఫ్లోరసెంటు లా

పల్లెలలో, బస్తీలలో నిర్మాణ కార్యక్రమాలు

గాంధిజీ జయంతి సందర్భంగా కృషి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పొన్నూరు అక్టోబర్ 5 — మండల కాంగ్రెసు వర్తు వ్యాప్తిలోనుండు. వరదాయతీ సమితి కాంగ్రెసు సభ్యులు గాంధి లాల్ బహదూర్. అసిస్టెంట్ జయంత్యుత్సవాలు జరుపుకొన్నారు. పొన్నూరు మండల కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ కొత్తి మామ కృష్ణరావు. శ్రీ అధ్యక్షులు శేషగిరిరావు క్లాత్ మార్కెట్టు ఆవరణలో యేర్పాటులు శ్రీ దొవ్వ పూడి రాధాకృష్ణమూర్తి సమితి కాంగ్రెసు సభ్యులు తమ్మిశెట్టి రామలింగం గాంధిజీ లాల్ బహదూర్ల ఫొటోలకు మాలలు వేసి ఉత్సవాలకు అధ్యక్షత వహించారు "గాంధిజీ సిద్ధాంతాలు, ప్రజల కర్తవ్యం" గురించి శివన్యసించారు. బాల బాలికలకు మిఠాయిలు పంచారు.

తాడికొండ

తాడికొండ, అక్టోబరు 5 — తాడికొండ యువక మండలి వారు గాంధి లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి పురస్కరించుకొని రక్షణ నిధికై పనిచేసి మయూరి జంక్షన్ యువక మండలి ప్రెసిడెంటు శ్రీ త్రిపురనేని బ్రహ్మేశ్వరరావు ఎగురవేశారు.

పొన్నూరు

పొన్నూరు అక్టోబరు 5 — మహాత్మా గాంధి 99 వ జయంతిని పురస్కరించుకొని స్థానిక సాహిత్య, సాంస్కృతిక వేదికపొన్నూరుతో కలసి ప్రజల అధ్యక్షతన ఎదిక అధ్యక్షతన రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టరు కె సత్యనారాయణరావు. వేదిక ఉపాధ్యక్షులు శ్రీ ఇస్కా వసంత కుమార్ సినీదర్శకులు శ్రీ మాధవ పెద్ది రాం గోపాల్, బైళ్ళ నిత్ర రోడ్డుకూడలి పంచుసేవకులు ఇస్కా చెంచయ్య, డాక్టర్ జి రాజకిష్టం పి లక్ష్మీకాంతమ్మ జేసుదాసు ప్రభృతుల సమక్షంలో ప్రజల జ్ఞాపకశక్తిని పెంచుటకు కళాశాల విద్యార్థి మహమ్మదు ఎర్రు పిన్నల్ ఎదురు ఉత్కృష్టరికి గాంధి చిత్రపటాన్ని కూడా బహుకరించారు.

హిందీ ప్రేమికుడలిలో శ్రీ పి. వి. కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీయుతులు పోలాప్రగడ సత్యనారాయణ మూర్తి, డాక్టరు తుర్లపాటి శేఖర్, ఇస్కా వసంతకుమార్, పి. ధనంజయరావు ప్రభృతులు ఉపన్యసించారు.

బందరు

బందరు, అక్టోబరు 5 — కృష్ణాజిల్లా కాంగ్రెసు కమిటీలో జరిగిన సమావేశంలో జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ నందిగామ సూర్యనారాయణ అధ్యక్షతన గాంధిజయంతి ఉత్సవాలు జరిపారు. శ్రీ వుప్పుల కృష్ణమూర్తి పంతులు రావు సత్కారోత్సవం చేశారు శ్రీ వై. నాగేశ్వరరావు గాంధి జీవితం గురించి ఉపన్యసించారు.

ఇందు ఎదుట గాంధీతత్వ సమితి కార్యాలయంలో సెక్రటరీ శ్రీ వుప్పుల కృష్ణమూర్తి పంతులు రావు ఎత్కోత్సవం చేశారు.

భారీ బాణాసంచాతో సమేతుడు శ్రీ కొమ్మూరు వెంకటేశ్వరరావు అధ్యక్షతన గాంధి జయంతి ఉత్సవాలు తెలిసి. వార్డు మెంబరు సభ్యులు శ్రీ కాశీపతుని పూర్ణమల్లికార్జునరావు సత్కారోత్సవం చేశారు శ్రీ కన్నకోట వేంకటస్వామినాయుడు ఉపన్యసించారు.

హైదరాబాద్

హైదరాబాద్, అక్టోబరు 5 — ఇక్కడి ఆంధ్రవిద్యార్థి సంస్థ కాచిగూడ గాంధిజయంతి, కాలనీవాసుల సంఘం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జరిగినసభకు కాసనసభ్యులు శ్రీ టి. అంజయ్య అధ్యక్షత వహించారు. శ్రీ పి.ఆర్ కృష్ణరాజు, శ్రీ జి. నాగేశ్వరరావు, శ్రీ డి వి. కృష్ణారావు, శ్రీ ప్రభాకర్‌రావు, శ్రీ ఎం ఆర్. రెడ్డి ప్రసంగాలు చేశారు

దిల్‌సుఖ్ నగర్‌లో రవీంద్ర బాలానంద సంఘం ఆధ్వర్యాన గాంధిజయంతి జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ జి రామకృష్ణ అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ ఎం. సుబ్బారావు స్వాగత వచనాలు పలికారు.

అవనిగడ్డ

దివిసీమ వైజ్ఞానిక, సాంఘిక సేవా సమితి ఆధ్వర్యాన అవనిగడ్డలో గాంధి జయంత్యుత్సవాలు జరిగాయి. అవనిగడ్డ వరదాయతీ సమితి ప్రెసిడెంటు శ్రీ అన్నపరెడ్డి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. జిల్లా ఎరిపిత్ ఉపాధ్యక్షులు శ్రీ మండలి వెంకటకృష్ణారావు, శ్రీయుతులు కోనూరు సుబ్బారావు, గాంధి రామారావు, కె. బ్రహ్మయ్య, ఉపన్యసించారు. గాంధి శత జయంత్యుత్సవాల సందర్భంగా నిరాణ కార్యక్రమాన్ని అమలుజరపాలని శ్రీ కృష్ణారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పాలకొల్లు

పాలకొల్లు, అక్టోబరు 5 — కార్యకర్తల వల్లనే కాంగ్రెసుసంస్థ శక్తివంతంగా ఉంటుందు. సంస్థను శక్తివంతం చేసే బాధ్యత వారిదేనని పి. సి. పి. అధ్యక్షులు శ్రీ కొకాని వెంకటరత్నం నిన్న సాయంత్రం ఇక్కడి కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో అభిప్రాయపడ్డారు. మిగిలిన గోదావరి జిల్లా పరిషత్తు అధ్యక్షులు, కాసనసభ్యులు, అనేకమంది కాంగ్రెస్ కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు. పలువురు కార్యకర్తలు కూడా సమావేశంలో ప్రసంగించారు. ప్రారంభంలో పాలకొల్లు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రామవరపు స్వాగతం చెప్పారు.

కానూరులో హరిజనులకు భూదానం

గాంధి జయంతి ఉత్సవ సందర్భంలో

విజయవాడ అక్టోబర్ 5 — కంకిపాడు పంచాయతి సమితికి చెందిన కానూరు గ్రామంలో గాంధి జయంతి సందర్భంలో హరిజనులకు భూదానం జరిగింది.

కంకిపాడు పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ వల్లూరి పూర్ణచంద్రరావు హరిజనులకు మంచినీటి బావికి శంకుస్థాపన చేశారు. ఆ బావికి సమీపంలో ఆయనే భరిస్తానని వెల్లడించారు.

కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు అధ్యక్షతన సభజరిగిన. సర్ ఎల్.ఎం మస్తాన్ రావు స్వాగతం చెప్పారు.

వల్లూరి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ తమ సమితిలో హరిజనులకు అధిక ప్రాధాన్య మిస్తామని. 17 గ్రామాలలో ఎటాల ఎంపికం ప్రారంభం కొనసాగుతుందని, గాంధిజయంతి సందర్భంలో ప్రత్యేకముగా కానూరులో 34 మంది హరిజనులకు భూదానం చేయా ఎటాలు ఇవ్వడం జరుగుతోందని తెలియచేశారు.

కేంద్రమంత్రి డాక్టర్ కె. యల్. రావు హరిజనులకు ఎటాలు అందచేశారు. విజయవాడ తహసీల్దారు శ్రీ కిరెడ వెంకటేశ్వర్లు కేతనకొండ, కానూరు గ్రామాలలో నూతన ప్రత్యేకానికి స్థలపరిశీలనం చేయడం వల్లనే ఈ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని శ్రీ రావు తెలియచేశారు.

శ్రీ జి. వి. రాజు. శ్రీ వసిమోలు వెంకటాపు ప్రసంగించారు.

కేతనకొండలో మంచినీటిబావి

విజయవాడ అక్టోబర్ 5 — మైలవరం నియోజకవర్గానికి చెందిన కేతనకొండలో మహమ్మదీయుల పేటలో విజయవాడ పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జి యస్. రాజు మంచినీటిబావికి గాంధిజయంతి సందర్భంలో శంకుస్థాపన చేశారు

మైలవరం పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ ఎస్ ఎ. ఆర్ జి. వరవింహారావు పాల్గొన్న కార్యక్రమం నిర్వహించారు.

సమావేశానికి కేంద్ర నీటిపారుదల శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు అధ్యక్షత వహిస్తూ గాంధీజీ శతవార్షిక ఉత్సవాలను పురస్కరించుకుని హరిజనవాడలలో వందమంచినీటి బావులు తవ్వడం వంద వాడలకు విద్యుదీకరణ చేయడానికి తమ పథకాన్ని రూపొందించామని గాంధి శతవార్షిక బావులకు నీటికి నామకరణ చేయబడునని అయనతెల్పారు.

కానన సభ్యులు శ్రీ వసంతమోలు వెంకట్రావు ప్రసంగిస్తూ ఈ కార్యక్రమం తమ నియోజకవర్గంలో ప్రారంభించినందుకుతమ కృతజ్ఞతను తెలియజేస్తారు. బావిని గ్రామస్తులు శ్రమదానంతో తవ్వుకొనాలని కట్టుబడికి అయే ఖర్చులు శ్రీ జి. యస్ రాజు భరిస్తారని తెలియచేశారు.

పంచాయతి సర్పంచ్ శ్రీ ఉమర్‌షా స్వాగతం చెప్పారు. శ్రీ ఎస్. వి. ఆర్. జి. నరసింహారావు వందన సమర్పణ చేశారు.

సమావేశానికి కంకిపాడు పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ వల్లూరు పూర్ణచంద్రరావు, శ్రీ యస్. యం. ఎ ఖుద్దూసీ హాజరయ్యారు.

గుడివాడ రోటరీక్లబ్ ఆధ్వర్యాన కరువు వ్యాధులను నిరోధించే టీకాల కార్యక్రమానికి రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ సతీమణి శ్రీమతి శ్రీపాదరావు కిల్పాడి ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం. ఈ పథకం డైరెక్టర్ డాక్టర్ పి. ఎల్. నరసింహారావునుకూడా చిత్రంలో చూడవచ్చు

గ్రామీణ ప్రాంతాలలో కుటుంబ నియంత్రణ

పెక్కుమంది డాక్టర్లచే శిబిరాల నిర్వహణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పరసరావుపేట, అక్టోబరు 5 — కుటుంబ నియంత్రణ పక్షోత్సవం సందర్భంగా గుంటూరు జిల్లాలో నరసరావుపేట సమితిని కేంద్రీకృత కుటుంబ నియంత్రణ కార్యక్రమం ప్రాంతంగా ఎన్నుకొన్నారు. కార్యక్రమాలు విజయవంతంగా చేయడానికి, సమితి పిల్లంది బి డి ఓ. శ్రీ ఎస్. సి హెచ్. వెంకన్న తీవ్రంగా కృషి చేశారు. మొదటి వారం గ్రామాలలో బహిరంగ సభలు జరిపి, రెండవ వారంలో అవగాహన నిర్వహించారు.

ఎన్నర్లలో జరిగిన బహిరంగ సభకు రాజ్యసభ సభ్యులు శ్రీ కాసు వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు జిల్లా పరిషత్తు ఛైర్మన్ శ్రీ దూరి నాగేశ్వరరావు. జిల్లా పౌర సంబంధాలశాఖ అధికారి శ్రీ నర్రా గోపాల కృష్ణమూర్తి, డి.ఎం.ఓ. డాక్టరు వరదరాజులు తదితరులు కుటుంబనియంత్రణ అవసరాన్ని వివరించారు.

సమితి ప్రాంతం విన్నర్ల, రెడ్డిపాలెం, నక్కరికల్లు, రూపెనగుంట గ్రామాలలో వేసక్టమీ కేంద్రాలను నిర్వహించారు. 236 మంది పురుషులకు, 27మంది స్త్రీలకు లూప్ ధారణ చేశారు.

ఫామిలీ ప్లానింగ్ డాక్టరు పి. వెంకటరెడ్డి, జయరామయ్య, కృష్ణకుమారి ఆధ్వర్యాన వసక్టమీ నరసరావుపేటలోని ప్రభుత్వం ఆసుపత్రి డాక్టర్లు రవి, జయప్రద సహకరించారు.

సమితి అధ్యక్షులు శ్రీ దొండేటి కృష్ణారెడ్డి వి. డి ఓ. శ్రీ ఎస్. సి హెచ్. వెంకన్న, పౌర సంబంధాల శాఖాధికారి శ్రీ కె. ఎల్. నారాయణమూర్తి, పంచాయతి ఆఫీసరు శ్రీ వి వీర నారాయణ, గణాంకశాఖాధికారి శ్రీ ఎం. రాజారావు, శ్రీ పి.వి. సుబ్బారావు తదితరు సమితి ఉద్యోగులు నిర్విరామంగా ఇందుకు కృషి చేశారు.

సల్లజర్ల సమితి

కాడేపల్లిగూడెం, అక్టోబరు 5 — కుటుంబ నియంత్రణ పక్షంలో సల్లజర్ల పంచాయతి సమితికి చెందిన వెంకటరామన్నగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టరు ఇందుకూరి ఎదురాజు 102 మంది పురుషులకు శస్త్రచికిత్స చేశారు. ఈ కేంద్రంలోనే పూర్ణ మహిళా వైద్యాధికారిణి డాక్టరు పొన్నాలక్ష్మి 15 మంది స్త్రీలకు లూప్ అమర్చారు.

పోడూరు సమితి

పాలకొల్లు, అక్టోబరు 5 — పోడూరు పంచాయతి సమితిలో చేరిన లంకలకొడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసరు డాక్టరు కలిపిండి వెంకటరామరాజు తమ సిబ్బందితో కలసి కుటుంబ నియంత్రణ పక్షోత్సవం సందర్భంగా ప్రచారంపట్టణాలు, పెనుమదం, వేరంగి, పూలపల్లి, దిగమర్రు, లంకల కోడేరు పంచాయతీలలో ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామాధికార్ల, సంపూర్ణ సహకారంతో కుటుంబనియంత్రణ శిబిరాలు నిర్వహించి, ఆయా గ్రామాలలో 112 వసెక్టమీ ఆపరేషన్లు చేశారు.

నందిగామ సమితి

రాఘవాపురం, అక్టోబరు 5 — నందిగామ పంచాయతి సమితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యాన కుటుంబ నియంత్రణ పక్షోత్సవాల సందర్భంగా చందర్లపాడు, నందిగామ, మునగచర్ల, కొనాయపాలెం, నందిగామ, గుత్తవారి పాలెం, వెలికొత్తపాలెం, రాఘవాపురం, అనిగళ్ళపాడు గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు డి. జయరాజు, పి. సీతారామయ్య తమ సిబ్బందితో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటుచేసి 65 మంది పురుషులకు వేసక్టమీలు చేశారు.

తొండంగి

పెద్దాపురం, అక్టోబరు 5 — అన్నవరం పంచాయతి సమితికి చెందిన తొండంగిలో ఇటీవల రావికంపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యాన కుటుంబనియంత్రణ శస్త్ర చికిత్సల కేంద్రానికి సర్పంచ్ శ్రీ దామెర వెంకటకృష్ణారావు ప్రారంభోత్సవంచేస్తూ మన ఆర్థిక సంపత్తికి అనుగుణంగానే సంతాన ఉత్పత్తి పుండవలెనని అన్నారు. అధిక జనాభావల్ల మనుష్యులు దేశం విస్తీర్ణం పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తుందని ఆయన వివరించారు.

గ్రామ మునిసిఫ్ శ్రీ సుబ్బారావు యువజన సంఘం కార్యదర్శి శ్రీ ఎం. సత్యనారాయణకూడా పరిమిత సంతాన ప్రయోజనాలను వివరించారు.

రావికంపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టరు ఎం. శ్రీనివాసరావు తమ సిబ్బంది శ్రీ ఎం. ఆదియ్య, కుమారి విజయలక్ష్మి, శ్రీమతి మరిడిమ్మ సహకారంతో 24 మంది పురుషులకు వేసక్టమీ ఆపరేషన్లు చేశారు.

వేటపాలెం

వేటపాలెం, అక్టోబరు 5 — ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇప్పటి వరకు 104 వేసక్టమీ ఆపరేషను చేశారు. కుటుంబ నియంత్రణ పక్షోత్సవం సందర్భంగా రెండు శిబిరాలను నిర్వహించి 29 వేసక్టమీలను చేశారు. పంచవర్షాంతంలోగా వేయ్యి వేసక్టమీలు పూర్తిచేయడానికి సమితి అధ్యక్షులు శ్రీ రొండా రామస్వామిరెడ్డి, వి. డి ఓ శ్రీ రంగారావు, మెడికల్ ఆఫీసరు శ్రీ రామకృష్ణారెడ్డి కృషిచేస్తున్నారు.

కంకిపాడు సమితి

కంకిపాడు, అక్టోబరు 5 — కుటుంబ నియంత్రణ పక్షం గతనెల 30వ తేదీతో పూర్తయినది. గత 15 రోజులలో సుమారు 70 మంది పురుషులకు ఆపరేషన్లు చేశారు. ఈ సందర్భంగా పెనమలూరు, తోట్లవల్లూరు, కంకిపాడు, కడిమానూరులలో శిబిరాలను నిర్వహించారు. తుది సమావేశం 30 వ తేదీన కంకిపాడులో సమితి ప్రెసిడెంటు శ్రీ వల్లూరు పూర్ణచంద్రరావు అధ్యక్షతన జరిగింది. వి. డి ఓ శ్రీ కోకా చలపతిరావు, మెడికల్ ఆఫీసరు శ్రీ పి. వి. ప్రసాదరావు వివరాలు చెప్పారు. సమితి ఎలక్ట్రికల్ రిలేషన్స్ ఆఫీసరు శ్రీ మూల రాఘవయ్య జరిగిన అభివృద్ధిని వివరించారు.

బుక్కరాయ సముద్రం

అనంతపురం, అక్టోబరు 5 — అనంతపురం జిల్లా కలెక్టరు శ్రీ జి ఆర్ రాసింగ్ సమాల సమితి ఆధ్వర్యాన బుక్కరాయ సముద్రం గ్రామంలో మొన్న శిబిరాన్ని ప్రారంభించిన సందర్భంలో 36 మందికి వేసెక్టమీ ఆపరేషను, అయిదుగురు స్త్రీలకు లూపులు అమర్చాము.

ఆ సందర్భంలో జరిగిన బహిరంగసభకు సమితి అధ్యక్షుడు శ్రీ టి కె. ఆదివారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. అనంతపురం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. ఆర్. రామచంద్రుడు జిల్లా కుటుంబనియంత్రణ అధికారి డాక్టర్ ఎ. రత్నయ్య. శ్రీయుతులు ఎ. చిదంబర రెడ్డి, పి. ఆదిన్న కె. రంగనాయకులు ప్రసంగించారు.

కడప జిల్లా

కడప, అక్టోబరు 5 — కుటుంబనియంత్రణ పక్షోత్సవం సందర్భంగా కడప జిల్లా ఇప్పటివరకు 26 కుటుంబనియంత్రణ శిబిరాలను ఏర్పాటుచేసి 726 వేసెక్టమీలను, 525 లూపులను అమర్చడం జరిగిందని జిల్లా డివ్యూటి వైద్యాధికారిణి డాక్టరు కె. పుష్పావతిదేవి పేర్కొన్నారు.

నంద్యాల

విజయవాడ, అక్టోబరు 5 — నంద్యాల లోని రైల్వే ఆరోగ్యకేంద్రంలో కుటుంబ నియంత్రణ శిబిరానికి సెప్టెంబర్ 30 వ తేదీన శ్రీ ఆర్. శ్రీనివాసన్ ప్రారంభోత్సవం చేశారు.

నంద్యాల, చిత్రకుంటలోని కుటుంబ నియంత్రణ శిబిరాలలో 100 సైనికులకు వేసక్టమీ ఆపరేషన్లు చేశారు. 42 లూపులను స్త్రీలచేత ధరింపచేశారు. వేసక్టమీ ఆపరేషనలు చేయించుకున్న 65 మంది నాల్గవ శ్రేణి ఉద్యోగులకు 650 రూపాయల నగదును ఎంపిచేశారు.

భూమిశిస్తు చెల్లింపులో రైతుల సహకారం

విశాఖపట్టణం జిల్లా పరిషత్తు అధ్యక్షుల విజ్ఞప్తి

కొత్తవలస, అక్టోబరు 5 — శృంగవరపుకోట తాలూకా రైతులు విశాఖపట్టణం జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ రాజా సాగి శేఖరామరాజు అధ్యక్షతన ఇటీవల ఇక్కడి సమావేశమై వారి కోర్కెలను అధికారులకు తెలియపరచేందుకు ఒకప్రతినిధిని ఎన్నుకున్నారు ఈ తాలూకా నలుమూలలనుంచి 250 మంది ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

భూమిశిస్తును ప్రభుత్వం ఏ పరిస్థితులలో పెంచవలసివచ్చిందో శ్రీ రాజా శేఖరామరాజు వివరిస్తూ భూమిశిస్తు వసూలు చెల్లింపులో ప్రభుత్వానికి సహకరించవలసిందిగా విజ్ఞప్తిచేశారు ఇందువల్ల రైతులు కోర్కెలనివిన్నటిని పరిశీలించే ఎడయంలో సహకారానికి అప్పటిచ్చే స్థితిలోను ప్రభుత్వం వుండగలదని ఆయన వివరించారు

జిల్లా పరిషత్తు అధ్యక్షులకి ప్రతినిధులకు శ్రీ వి. రామచంద్రరావు స్వాగతం చెప్పారు పరిషత్తు అధ్యక్షులు, ఆయన సోదరుడు శ్రీ రాగి సూర్యనారాయణరాజును అభినందించారు

సర్పంచ్ శ్రీయుతులు తీగల నాగేశ్వరరావు జి. సత్యనారాయణ నాయుడు కూడా ఈ సందర్భంలో ప్రసంగించారు

బాలికోన్నత పాఠశాలకు భవనం

విజాయాబాద్‌లో మంత్రిచే శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజాయాబాద్, అక్టోబరు 5 — ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మొన్న ఇక్కడ బాలికల హైస్కూల్ భవనానికి శంకుస్థాపన జరిగింది.

పిల్లలసంక్షేమ కేంద్రంఆవరణలో ఈ భవన నిర్మాణం లక్షరూపాయల ఖర్చుతో ప్రారంభమైంది. ఈ కేంద్రానికై మరొకరూపాయల ఖర్చుతో మరొక భవననిర్మాణం జరుగుతున్నది

సభకు జిల్లాకలెక్టరు శ్రీ టి ఎల్ శంకర్ అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె ఆర్. రాజారెడ్డి పార్లమెంటు సభ్యులు శ్రీ ఎం. నారాయణరెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి ప్రసంగించారు.

ప్రభుత్వం సహాయంలేకుండా, ప్రజల చందాతో, విజాయాబాద్ ఫ్రీ ఎడ్యూకేషన్ సొసైటీ వారి ఆధ్వర్యాన, స్కూల్ భవన నిర్మాణం జరుగుతున్నందుకు మంత్రి వారిని అభినందించారు.

విద్యార్థి సంఘం

విజాయాబాద్ శ్రీ లంకాకాల విద్యార్థి సంఘానికి మంత్రి పి.వి. నరసింహారావు పారంభోత్సవం జరిపారు. కాలేజి ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కుమారి విజయభారతి స్వాగతం పలికిన కాలేజీకార్యక్రమాలను సమీక్షించారు. విద్యార్థి సంఘం అధ్యక్షులు కుమారి జి. కామేశ్వరి, యూనియన్ కార్యక్రమాల వివరికను తదనంతరం యూనియన్ ప్రధాన కార్యదర్శిని కుమారిటి. ఆదిలక్ష్మి ముఖ్య అతిథులకు పూలమాలలు వేశారు. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

అమలాపురం మునిసిపాలిటీ

మూడవ వార్డు ఎన్నిక ఫలితం వివాదాస్పదం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అమలాపురం అక్టోబర్ 5 — అమలాపురంలో మునిసిపాలిటీలో మూడవ వార్డు నుంచి ఎన్నికైన శ్రీ కైరాం ముత్యాలు ఎన్నిక చెల్లనిదిగా శ్రీ బిలా కృష్ణమూర్తి ఒక పిటిషను దాఖలుచేశారు.

ఇటీవల జరిగిన అమలాపురం మునిసిపాలిటీ ఎన్నికలలో మూడవవార్డులో కైరాం ముత్యాలు ఎన్నికైనట్లు ప్రకటించారు కైరాం ముత్యాలుకు 309 ఓట్లు రాగా, పిటిషనర్‌కు 306 ఓట్లు పడ్డాయి.

శ్రీ ముత్యాలుకు నమోదైన ఓటులో 12 ఓట్లు సవ్యమైనవి కావని ఓట్ల లెక్కింపులో కూడా అవకతవకలు జరిగాయని. అందువల్ల ముత్యాలు ఎన్నిక చెల్లనేరదని ప్రకటించాలని ఎన్నికైనట్లు ప్రకటించాలని శ్రీ కృష్ణమూర్తి తమ పిటిషన్‌లో పేర్కొన్నారు.

అమలాపురం మునిసిపాలిటీ వైర్మన్ ఎన్నిక 18వ తేదీన జరుగుతుంది.

నాలుగు మునిసిపాలిటీ

కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్స్ సమావేశం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పాలూరు, అక్టోబరు 5 — ఇటీవల కొత్తగా ఎన్నికైన 20 మంది మునిసిపల్ కౌన్సిలర్లు పాలూరు పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ ఎ సత్యనారాయణ నివాస గృహంలో సమావేశమైనారు. ఈ కౌన్సిలర్లు గౌరవార్థం ఒక విందు చేశారు.

వైర్మన్‌గా శ్రీ ఎ. ఎరుకులనాయుడును, వైస్ వైర్మన్‌గా శ్రీ కె పిలకటంతమును ఎన్నుకొనడానికి ఏకగ్రీవంగా నిర్ణయించుకున్నారు. రెండు ప్రత్యర్థి వర్గాలమధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం ఈనిర్ణయంగైకొనడం జరిగిందని తెలుస్తున్నది

వైర్మన్ ఎన్నిక 18 వ తేదీన జరుగుతుంది.

విజయవాడలో క్షయరోగ నివారణపై గోష్ఠి

ఆయుర్వేద అకాడమీ ఆధ్వర్యాన

విజయవాడ, అక్టోబర్ 5 — అధికంగా క్రమించుట, ఎదుటుట, ఉపవసించుటవలన శరీరమునందలి దోషధాతువులు దూష్యములై క్షయవ్యాధికి కారణమగుచున్నదని అకాడమీ ఆఫ్ ఆయుర్వేద ఆధ్వర్యమున ఇటీవల ఇక్కడ జరిగిన గోష్ఠిలో డాక్టర్ ప్రకాశరావు తెలియజేశారు.

సమావేశానికి డాక్టర్ యం. వి. పద్మనాభరావు అధ్యక్షత వహించారు. డాక్టర్ పంబూరి హనుమంతరావు స్వాగతం చెప్పారు.

క్షయరోగ నివారణ విధానాలను గురించి శ్రీయుతులు వి. అవధానార్యులు, శుక్రవర్తుల నరసింహార్యులు ప్రభృతులు ప్రసంగించారు.

గోదావరి పుష్కరాలకు రాజమండ్రిలో చేసిన యాత్రిక సౌకర్యాలు

పురపాలక సంఘం కృషిసమీక్ష

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, అక్టోబరు 5 — గోదావరి పుష్కరాలు ఇక్కడి గతనెల ఏ నుంచి 28 తేదీవరకు జరిగాయి గోదావరి పుష్కరాల నిర్వాహకు రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయలను పుష్కర కమిటీవారికి మంజూరు చేసింది. రాజమండ్రి మునిసిపాలిటీవారు పుష్కర కమిటికి రు 40 వేలు విరాళంగా ఇచ్చారు.

గోదావరి పుష్కరాలలో ఏర్పాటు, నిర్వహణలో చాకచక్యంతో, పటుదలతో పని చేసిన సెక్రటరి, సెషల్ ఆఫీసరు శ్రీ తోట కూర్మారావు మునిసిపలిటీ హెల్తు ఆఫీసరు డాక్టరు జి. గాంధి, మునిసిపల్ ఇంజనీయర్ శ్రీ వహీద్ అహమ్మద్ పనిచేసిన కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్‌ను పుష్కర కమిటీ సెక్రటరీని ప్రజలు కొనియాడారు

పుష్కరం రాష్ట్రాన్ని స్వయంగా సర్వేక్షించిన ముఖ్యమంత్రి అడిషనల్ డైరెక్టరు సేవలను కొనియాడారు. ఏర్పాటును జిలా మెడికల్ హెల్తు ఆఫీసరు డాక్టర్ వి. కామేశ్వరరావు పర్యవేక్షించారు. డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టరు పై. సుబ్రహ్మణ్యం ప్రతి విషయంలోను తగిన శ్రద్ధనహంచి, పని హాలిచ్చి పరిస్థితులను చక్కదిద్దారు.

యాత్రికుల సౌకర్యార్థం "పుష్కర నగరి"ను నిర్మించారు. పట్టణంలోని అన్ని విద్యా సంస్థలను మూసివేశారు.

నీటి సరఫరా కేంద్రంలోని టాంకులలోని మట్టిని తీసివేసి శుభ్రపరచారు. ఆంధ్రా పేపరు మిల్లు నుంచి పుష్కర నగరానికి పైపు గొట్టాలను వేయడానికి రు. 60 750 లు ఖర్చుపెట్టారు పేపరుమిల్లు యజమానులు రోజుకి 2 5 లక్షల గ్యాలన్ల నీటిని సరఫరా చేసి ఎంతో సహాయపడినారు. పట్టణంలోని పాడుపడిన కట్టడాలన్నింటిని దాగుచేశారు.

పుష్కరనగరం, కాకినాడ రోడ్డునుంచి ఇతర మార్గాలను కొత్తగా వేశారు. కోటిలింగాల వద్దకు ప్రధాన మార్గమైన టెంపరు రోడు కొత్తది చేశారు. తాత్కాలిక మరుగుదొడ్లు, పాయఖానాలు, స్నానాలగదులకు రు 21,000 లు ఖర్చు పెట్టారు.

యాత్రికులు బాహాటాల రాక పోకలకు వీలుగా కంచె అడితేలు. కోటిలింగాలపిట్టగిలి ఆక్రమణలను తొలగించడానికి ప్రత్యేక శ్రద్ధ వహించారు.

పురపాలకసంఘం అధికారుల ప్రత్యేక పర్యవేక్షణ కింద ఈ పంచవర్షపుష్కరోత్సవాలు పూర్వపు పుష్కరాలకు దిగ్విజయంగా జరిగినట్టు భావించారు.

జగ్గయ్యపేటలో దేవీనవరాత్రులు

జగ్గయ్యపేట, అక్టోబర్ 5 — శ్రీకన్యకా పరమేశ్వరి దేవస్థానంలో 12 వ తేదీవరకు దేవీ నవరాత్రుత్సవాలు జరుగుతాయి. అలంకారాలు ప్రార్థనలు గానసంధ్యలు జరిగే భజనలు, ఎహస్త్ర నామార్చనలు, పురాణప్రవచనాలను ఏర్పాటుచేశారు.

ఆకాశవాణి

శనివారం, అక్టోబర్ 7

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం. శుభోదయం. 6.10 భక్తిరంజని. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సూక్తిమంజరి. 6.50 బజారుధరలు. 6.55 విరామసంగీతం. 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీత క్షణ. 8.00 ఆంగ్లంలో వార్తలు. 8.30 వాద్యబృందం మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 తరుణభారతి. 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.50 తెలుగులో వార్తలు. సా॥ 5.30 స్థానిక ప్రకటనలు. 5.35 సంప్రదాయ కీర్తనలు. 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.0 ప్రాంతీయ వార్తలు. 6.15 వాద్యబృందం. 6.25 ప్రకటనలు. 6.30 పంట సీమలు. 7.00 తెలుగులో వార్తలు. 7.15 హైదరాబాదు వలె 7.30 జాతీయ తరంగిణి. 7.45 "నా దృష్టిలో" ఎడిటర్ 8.00 కవ్వలత క్రోతలు కొరిన పాటలు. 9.00 ఆంగ్లంలో వార్తలు 9.15 ఢిల్లీ నుంచి రిలే. 11.00 ఆంగ్లంలో వార్తలు. 11.05 జనగణ మన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం. మంగళధ్వని. 6.10 భక్తిరంజని. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సూక్తిమంజరి. 6.50 వాద్యగోష్ఠి. 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీత క్షణ. 7.45 సుమధుర సంగీత 8.00 ఆంగ్లంలో

అస్సాం భవితవ్యంపై ప్రతిపక్షాలతో చర్చలు

వచ్చే పార్లమెంటు సమావేశం సందర్భంలో జరపనున్నట్టు హోంమంత్రి చవాన్ వెల్లడి

న్యూఢిల్లీ అక్టోబర్ 5—

అస్సాం పునర్వ్యవస్థీకరణ సమస్యకు సంబంధించి పార్లమెంటులోని ప్రతిపక్ష నాయకులతో నవంబర్ మూడవవారంలో పార్లమెంటు ఉభయ సభలు సమావేశమయ్యే సందర్భంలో తాను చర్చలు జరిపగలనని కేంద్ర హోం మంత్రి శ్రీ వై బి చవాన్ చెప్పినట్టు తెలుస్తున్నది.

అస్సాం రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరించడానికి వీలుగా రాజ్యాంగానికి ఆమోదయోగ్యమైన సవరణలు మార్గాన్ని కనుగొనడంలో తమ సహకారాన్ని అందించవలసిందిగా ప్రతిపక్ష నాయకులకు వ్రాసిన లేఖలో శ్రీ చవాన్ కోరినట్టు తెలుస్తున్నది.

పార్లమెంటులో ప్రతిపక్ష నాయకులు యీతులు ఎస్ జి బర్వే. ఎబి వాజ్‌పాయి ఎస్ ఎ డాంగే కె అంబాలన్, మధులిమాయే ఎకె గోపాలన్, ఎస్.ఎన్. మిశ్రా వేదే హుమాయూన్ కబీర్. ఫాంక్ అంథోని దహ్యాభాయ్ సెజెల్. టూపేకి గుప్త, విరేన్ మజుందార్‌కు శ్రీ చవాన్ లేఖలు పంపించారు

సదాశివ త్రిపాఠిపై ఎన్నికల పిటిషన్

కొట్టివేస్తూ ఒరిస్సా హైకోర్టు న్యాయమూర్తి తీర్పు

కటక్ అక్టోబర్ 5—ఒరిస్సా అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ సదాశివ త్రిపాఠి దాఖలు చేయబడిన ఎలెక్షన్ పిటిషన్‌ను ఒరిస్సా హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జి. కె మిశ్రా నిన్న కొట్టివేశారు శ్రీ త్రిపాఠి ఎన్నిక నవ్యత్యసదేనని. పిటిషనర్ నామినేషన్‌ను రిటర్నింగ్ ఆఫీసర్ తిరస్కరించడంకూడా సవ్యమేనని న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

గత జనరల్ ఎన్నికలలో నౌరంగ్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీచేయడానికి తానుదాఖలు చేసుకున్న నామినేషన్‌ను రిటర్నింగ్ ఆఫీసర్ తిరస్కరించారని పిటిషనర్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

ఉత్కళ కాంగ్రెసు అధ్యక్షునికి శ్రీ కామరాజ్ పిలుపు

కటక్, అక్టోబర్ 5—ఒరిస్సాకాంగ్రెసు సంస్థ ఎన్నికల నిర్వహణలో ఎదుర్కొంటున్న చిక్కులగురించి చర్చించడానికి ఢిల్లీ రావలసిందిగా ఉత్కళప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుని శ్రీ కామరాజ్ ఆహ్వానించినట్టు తెలుస్తున్నది.

కలహండి, గంజాం మినహా రాష్ట్రంలోని తక్కిన ప్రాంతాలలో కాంగ్రెసు పక్షాల జాబితాలు అసమ్మతమైనవిగా వున్నందున ఉత్పన్నమైన సమస్యలపై శ్రీ కామరాజ్ సలహాను ఉత్కళప్రదేశ్ కాంగ్రెసు కోరింది.

ఆంధ్రప్రదేశ్‌లో ధాన్యం రాలుబడి

మామూలుగా వుండగలదని శ్రీ తిమ్మారెడ్డి అంచనా

హైదరాబాద్, అక్టోబర్ 5— ఈ ఏడాది రాష్ట్రంలో ధాన్యం రాలుబడి మామూలుగా వుండగలదని వ్యవసాయ మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి నిన్న ఇక్కడ చెప్పారు.

ఈ ఏడాది రాష్ట్రంలో 44నుంచి 45 లక్షల టన్నుల మేరకు ధాన్యం రాలుబడి వుండగలదని ఆయన అన్నారు.

ఇతర వంటల రాలుబడికూడా ఈ ఏడాది మామూలుగా వుండవచ్చునని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

అయితే మరికొంత వర్షం అవసరమని కూడా ఆయన అన్నారు.

కృష్ణా గోదావరి కాల్వల్లకింద గల 32 లక్షల ఎకరాలలో మామూలుగా దాదాపు 32 లక్షల టన్నుల ధాన్యం రాలుబడి వుంటుందని ఆయన అన్నారు.

బావుల్లకింద సాగు అయ్యే భూములలో ఎకరా రాలుబడి చేరువులకంద సాగు అయ్యే భూములలో రాలుబడికంటె ఎక్కువగా వుంటుందని ఆయన తెలియజేశారు.

రాష్ట్రంలో దాదాపు వందకరకాల వరి వంగడాలు వేసినట్టు శ్రీ తిమ్మారెడ్డి తెలియజేశారు

డాక్టరు పౌలస్‌కు సన్మానం

గుంటూరు అక్టోబరు 4 — వ్రమ ఖ విద్యావేత్త డాక్టరు పౌలస్‌కు సన్మానం. శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి వర్తంతి ఏడవ తేదీన ఇక్కడ జరుగుతాయని శ్రీ ఎస్ వి గురవులు తెలియచేశారు

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, అక్టోబర్ 5—

వెండి 1 కిలోగ్రాము	378.00
" 10 గ్రాములు	3.80

ధాన్యం

అక్కుపన్	31.13
వెంబర్లు	37.13

బియ్యం

అక్కుపన్	66.50
వెంబర్లు	76.02

అపరాలు

కందులు	160.00
మినుములు	170.00
పెసలు	139.00
శనగలు	200.00
వేరుశనక్కాయి	108.69
వేరుశనగ పప్పు	187.50
వేరుశనగ నూనె	342.10

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	500.00
పాలకొల్లులో	490.00
అమలాపురంలో	450.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాదు అక్టోబర్ 5—

(శ్రీ కె. జయప్రకాష్‌రావ్ అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. ఫోన్ నెం. 43939)

[ధరలు 100 కి జి. లకు]

వరుపు	252.00	270.00
కందులు	160.00	165.00
కందులు (తిన్నవి)	140.00	155.00
పెసలు	140.00	148.00
మినుములు	165.00	168.00
శనగలు	200.00	215.00
ఉలవలు	66.00	72.00
సత్తి గింజలు	66.00	67.00
వలుకు నూనె	33.75	—
పెద్ద కందిపప్పు	230.00	237.00
చిన్న కందిపప్పు	210.00	220.00
మినపపప్పు	247.00	250.00
పెసరపప్పు	190.00	197.00
వేరుశనగపప్పు	237.00	238.00
ఇలాతికాయ	65.00	85.00
దనియాలు	160.00	165.00
శనగపప్పు	210.00	215.00
నెల్లం	190.00	220.00
మిర్చి	250.00	290.00
పంతపండు	210.00	227.00
ఉల్లిగడ్డలు	26.00	31.50
గోధుమలు [బస్తి]	140.00	148.00
కుసుమలు	94.00	96.00
నువ్వులు [తెల్లవి]	155.00	168.00
ఎర్ర గోధుమలు	120.00	130.00
ఎక్క గోధుమలు	154.00	155.00
ఇలాతి పలుకులు చిన్నవి	1 0.00	136.00
ఇలాతి పలుకులు పెద్దవి	185.00	190.00
తమిదాలు	126.00	12[illegible].00
[illegible]దులు	68.00	69.50

కేరళలో ఇంజనీర్ల సమ్మె విరమణ

తమ ఆందోళనలో రాజకీయాల ప్రమేయం నిరోధానికి కార్యాచరణ సమితి చర్య

అరెస్టులోగల సిబ్బంది విడుదలకు ప్రభుత్వం ఉత్తర్వు

తిరువేంద్రం, అక్టోబర్ 5 —

కేరళ ప్రభుత్వ ఇంజనీరింగ్ సిబ్బంది గత 55 రోజులుగా సాగిస్తున్న సమ్మెను నేడు ఏకపక్షంగా విరమించారు.

ఇంజనీర్ల కార్యాచరణ సమితి ఈ మేరకు ఆమోదించిన ఒక తీర్మానాన్ని నేడు ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం ఎస్ నంబూద్రిపాద్‌కు, తదితర మంత్రులకు సమర్పించారు

కార్యాచరణ సమితి ఆమోదించిన తీర్మానాన్ని నేటి మధ్యాహ్నం 12.30 గంటలకు కార్యాచరణ సమితి నాయకుడు శ్రీ జి గంగాధరన్ ప్రభుత్వ సెక్రటేరియట్ మెయిన్ గేట్ ఎదుట గుమికూడిన సుమారు రెండు వందల మంది ఇంజనీరింగ్ సిబ్బందికి చదివి వినిపించారు.

నేటి ఉదయం బైరాయింపు సత్యాగ్రహం ప్రారంభించిన ఎదిమంది ఇంజనీర్లతో సహా ఇంజనీరింగ్ సిబ్బంది అంతా సెక్రటేరియట్ వద్ద నుంచి ప్రశాంతంగా వెళ్ళిపోయింది.

జీతాలను సవరించాలని కోరుతూ జూలై ప్రారంభం మొదలుకొని మూడు నెలలుగా ఇంజనీర్ల వరకు సుమారు 3,200 మంది ఇంజనీరింగ్ సిబ్బంది గత ఆగస్టు 11 వ తేదీన సమ్మెను ప్రారంభించారు.

ఇంజనీర్లు సాగిస్తున్న సమ్మెను రాజకీయాలలో నిండా లాగడానికి రాజకీయ పార్టీలు యత్నిస్తున్న దృష్ట్యా తమ సమ్మెలో రాజకీయాల ప్రమేయం లేకుండా చేయడానికి, రాష్ట్రాలలోని అభివృద్ధి కార్యక్రమాలు దెబ్బతినకుండా చూడడానికి తాము సమ్మెను ఏకపక్షంగా విరమిస్తున్నట్టు కార్యాచరణ సమితి ప్రకటించింది.

రాజకీయాలతోను రాజకీయ పార్టీలతోను తమ ఆందోళనకు ఎట్టి సంబంధంలేదు వారు స్వయం చేశారు.

అరెస్టు చేయబడిన ఇంజనీర్ల విడుదలకు ప్రభుత్వం ఉత్తర్వు

ఇంజనీరింగ్ సిబ్బంది తమ సమ్మెను విరమించడానికి కర్యయాంచిన దృష్ట్యా, ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద అరెస్టు చేసిన 14 మంది ఇంజనీర్లను విడుదల చేయవలసిందిగా ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

ఇంజనీర్ల వస్త్రీనన్ ఉత్తర్వులను రద్దు చేయడం జరిగిందని తిమ తమ ఉద్యోగాలలో చేరవలసిందిగా ఇంజనీర్లను కోరడం జరిగిందని అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు.

టి. బి. సీళ్ల అమ్మకం ఉద్యమం

రాష్ట్రపతి, కేంద్ర ఆరోగ్య మంత్రి సందేశాలు

న్యూఢిల్లీ అక్టోబర్ 5— అక్టోబర్ 2 న ప్రారంభమైన టి బి సీళ్ల 18వ అమ్మకం ఉద్యమసందర్భంగా రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ ఈ ఉద్యమాన్ని ప్రశంసిస్తూ ఒక సందేశాన్ని ఇచ్చారు ఈ ఉద్యమానికి వంద రూపాయల విరాళాన్ని ఇచ్చారు.

క్షయ వ్యాధి క్షీణిస్తున్న జాతీయ సమస్య అని 1960 నుంచి క్షయ వ్యాధి నిరోధక సంఘం దాని రాష్ట్ర శాఖల ద్వారా ప్రతి యేడు గాంధీజయంతి మొదలుకొని రిపబ్లిక్ దినోత్సవం వరకు టి బి సీళ్ల అమ్మకం ద్వారా తమ కార్యక్రమానికి నిధులు సేకరిస్తున్నదని రాష్ట్రపతి తమ సందేశంలో తెలిపారు ప్రతి సంవత్సరం ఈ ఉద్యమానికి అధికారులు, అనధికారుల నుంచి విశేషంగా ప్రోత్సాహం లభిస్తున్నదని ఈ సీళ్ళను కొని ప్రతి ఒక్కరు క్షయ నివారణ ఉద్యమాన్ని ప్రోత్సహించాలని ఆయన కోరారు

కేంద్ర ఆరోగ్య మంత్రి సందేశం

కేంద్ర ఆరోగ్య మంత్రి ఎస్. చంద్రశేఖర్ 2 వ తేదీ నుంచి ప్రారంభమైన టి బి సీళ్ళ అమ్మకం ఉద్యమాన్ని విజయవంతం చేయవలసిందిగా దేశీయులను కోరారు. గత 16 సంవత్సరాలనుంచి మన దేశంలో టి బి సీళ్ళ అమ్మకం కొనసాగుతున్నదని ఇది క్షయ వ్యాధి నివారణ ఉద్యమానికి విశేషంగా తోడ్పడుతున్నదని కేంద్ర ఆరోగ్య మంత్రి పేర్కొన్నారు ఎదిహేను వారాలపాటు కొనసాగే ఈ ఉద్యమం ద్వారా దీపావళి క్రిస్మస్ లాంటి పండుగలు వస్తాయని ఆ సందర్భంగా నైనా దుర్వ్యసనపరులను క్షయవ్యాధి గ్రస్తుల సంక్షేమానికై ఈ సీళ్ళనుకొని క్షయవ్యాధి నిరోధ ఉద్యమానికి తోడ్పడాలని ఆయన కోరారు.

కృష్ణా జిల్లా మహిళా కాంగ్రెసు కన్వీనర్

విజయవాడ అక్టోబర్ 5 — కృష్ణా జిల్లా మహిళా కాంగ్రెసు కన్వీనర్‌గా శ్రీమతి చెన్నుపాటి విద్య నియమితులయ్యారు.

కేదార్‌నాథ్ శిఖరారోహణ బృందం

18750 అడుగుల ఎత్తున శిబిరం ఏర్పాటుచేసుకున్నట్టు వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబర్ 5— కేదారనాథ్ శిఖరానికి వాయవ్యంగా 20600 అడుగుల ఎత్తునవున్న ఒక ప్రదేశాన్ని తమ శిబిరంగా కేదారనాథ్ పర్వత శిఖరారోహణ బృందం ఎన్నిక చేసుకున్నది

జట్టునాయకుడు శ్రీ అమ్ముల్యదేవ్ ఈవిషయాన్ని నిన్న ఇక్కడకు వైర్‌లెస్‌లో తెలిపారు.

ఇక వారంరోజుల క్రితం తమ బృందం 18750 అడుగుల ఎత్తున వున్న ఒక ప్రాంతంలో శిబిరాన్ని ఏర్పాటు చేసుకున్నట్టు ఆయన తెలియజేశారు.

మొదట శిబిరాన్ని సెప్టెంబర్ 23వ తేదీన 15000 అడుగుల ఎత్తుగల ఒక ప్రదేశంలో ఈ బృందం ఏర్పాటు చేసుకొన్నది.

16 మంది సభ్యులుగల ఈ బృందం 22 770 అడుగుల ఎత్తునవున్న కేదారనాథ్ శిఖరాన్ని అధిరోహించాలని ప్రయత్నిస్తున్నది.

క్రీడాభిరామం

ఆంధ్ర సాఫ్‌బాల్ అసోసియేషన్ కొత్త కార్యవర్గం

గుంటూరు అక్టోబర్ 5— ఆంధ్రసాఫ్‌బాల్ అసోసియేషన్ 1967-68 సంవత్సర కార్యవర్గానికి ఈ క్రింది వారిని మొన్న ఇక్కడ జరిగిన సమావేశంలో ఎన్నుకొన్నారు. శ్రీ ఎన్. ఎస్. నరసింహారావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

ప్రెసిడెంట్ - శ్రీ ఇనాల పుల్లయ్య (ఏలూరు) వైస్ ప్రెసిడెంట్లు : శ్రీ ఎస్. మస్తాన్‌రావు (ఒంగోలు) శ్రీ ఎ అదినారాయణ (పత్తిపల్లి), శ్రీ టి కృపాదానం (భీమవరం), శ్రీ ఎమ్ సుబ్బారావు (మోపిదేవి), శ్రీ ఎ వెంకటేశ్వర్లు (పిడిగోలు), శ్రీ ఎ. అంజనేయులు (నరసరావుపేట).

ప్రధాన కార్యదర్శి : శ్రీ డి. కుమార్ సంయుక్త కార్యదర్శులు : శ్రీయుతులు ఎస్ ఎస్. నరసింహారావు (గుంటూరు) కె కాశీవిశ్వేశ్వర(గరవాడు) కోశాధికారి శ్రీ జి హెచ్. కుమార్.

దక్షిణ మండలం జూనియర్ జాతీయ ఫుట్‌బాల్ పోటీలు

మద్రాసు, అక్టోబర్ 5— దక్షిణ మండలం జూనియర్ నేషనల్ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్స్ జనవరి ఒకటవ తేదీ నుంచి కాలికటలో ప్రారంభమౌతాయి

కేరళ మద్రాసు ఆంధ్ర మైసూరు జట్టులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటాయి. లీగ్ ప్రాతిపదికపై మ్యాచ్‌లు జరుగుతాయి

టోర్నమెంట్‌లో విన్నర్స్, రన్నర్స్‌గా గెలుపొందిన జట్టులకు డాక్టర్ బి సి రాయ్ మెమోరియల్ కప్ అండర్ - మండలాల పోటీకి ఎని కచేయడం జరుగుతుంది

రామనాథన్ కృష్ణన్‌కు హెల్మ్స్ వరల్ టోఫీ బహూకరణ

మద్రాసు అక్టోబర్ 5—ఇండియా టెన్నిస్ అటగాడు రామనాథన్ కృష్ణన్‌కు ఎన్న సాయంత్రం నెహూ స్టేడియంలో స్పోర్ట్స్ రైటర్స్ క్లబ్ ఏర్పాటుచేసిన ఒక ఉత్సవంలో హెల్మ్స్ వరల్డ్ టోఫీని బహూకరించారు

మద్రాసులో అమెరికా సమాచార కేంద్రం సమాచార శాఖాధికారి ఎడ్డీకోరి ఫీల్డ్ హెల్మ్స్ టోఫీ మూడవ రామనాథన్ కృష్ణన్‌కు బహూకరించారు.

పార్టీల మార్పిడిని అరికట్టవలసిన అవశ్యకత

చీఫ్ విప్స్ సమావేశంలో కేంద్రమంత్రి వివరణ

సిమా అక్టోబర్ 5— పార్టీల మార్పిడి విధానం ఆమోదయోగ్యమైన రాజకీయ విధానం అయ్యేటట్టయితే అధికారంలో వున్న ప్రభుత్వానికి పార్టీలు మార్చేవారి నుంచి నిరంతరం ఖీతపడుతుంది అని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి డాక్టర్ రామ సుభగ్ సింగ్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

నిన్న ఉదయం ఇక్కడ ప్రారంభమైన చీఫ్ విప్స్ సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన భారత రాజకీయాలకు పార్టీల మార్పిడి కొత్త కాదు అన్నారు.

అయితే ఇటీవల సంభవిస్తున్న ఈపార్టీ మార్పిళ్ళ సిద్ధాంత భేదాల కారణంగా జరుగుతున్నట్టు కాదని అధిక సంఖ్యలకు మెజారిటీ కల్పించడంకోసం మాత్రమే జరుగుతున్నట్టిదని ఆయన తెలియచేశారు.

దీనివల్ల రాజకీయ నైతిక పరిస్థితిపై ప్రభావం పడి, ప్రజాస్వామ్య సంస్థల పై ప్రజల విశ్వాసం సడలిపోవడానికి దారి ఏర్పడుతున్నదని అయన అన్నారు.

పార్లమెంటులోను, రాష్ట్ర శాసనసభలలోను సక్రమమైన వ్యవహారాల నిర్వహణ వర్ధిల్లేటట్టు కొనసాగడానికి మార్గాలను సూచించవలసిందిగా డాక్టర్ రామ సుభగ్ సింగ్ సమావేశాన్ని కోరారు.

రాష్ట్రపతి జాకీర్ హుసేన్ సమావేశానికి ఒక సందేశం పంపుతూ పార్లమెంటరీ వ్యవస్థ అభివృద్ధి తొడ్పడే విధంగా నవీన పొందించుకోవలసిన అవసరం వెలిబుచ్చారు.

ప్రధాని ఇందిరాగాంధి ఒక సందేశం పంపుతూ. రాజకీయులకు కొన్ని సిద్ధాంతాలకు, సూత్రాలకు కట్టుబడివుండాలనిఅన్నారు

ఉపరాష్ట్రపతి శ్రీ గిరి ఉపప్రధాని శ్రీ దేశాయ్, లోకసభ స్పీకర్ శ్రీ సంజీవ రెడ్డి ప్రభృతులుకూడా సందేశాలు పంపారు

సింహం పంజా దెబ్బకు ఉద్యోగి మృతి

కలకత్తా, అక్టోబర్ 5— అటిపూర్ జూలాజికల్ గార్డెన్స్‌లో ఆఫ్రికా జాతి సింహం వున్న బోనును ఒక ఉద్యోగి విన్న కుతూహలం చేస్తుండగా సింహం అతనిపై దాడిచేసి పంజాలతో తీవ్రంగా గాయపరచింది.

ఆ ఉద్యోగిని సింహం బారినుంచి రక్షించినప్పటికి, మృత్యువు బారి నుంచి రక్షించలేకపోయారు. స్థానిక ఆసుపత్రిలో అతడు తరువాత మరణించాడు.

వైమసూరు శాసన మండలి సభ్యునిపై క్రమశిక్షణా చర్య

మూడు సంవత్సరాలపాటు కాంగ్రెసు నుంచి బహిష్కరణ

బెంగుళూరు, అక్టోబర్ 5— గత జనరల్ ఎన్నికలలో గుల్బర్గా జిల్లాకుచందిన అలంద శాసనసభ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థికి వ్యతిరేకంగా పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి పనిచేసినందుకు మైసూరు శాసనమండలి కాంగ్రెసు పక్షనాయకుడు శ్రీ అన్నారావు వీరభద్రప్పను పాటిలను మూడు సంవత్సరాలపాటు పార్టీ నుంచి బహిష్కరించడానికి మైసూరు కాంగ్రెసు నిర్ణయించింది

అవనీపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేసిన మరొక అరుగురిని కూడా పార్టీనుంచి ఆరు సంవత్సరాలపాటు బహిష్కరించారు.

విషాహారంకారణంగా 8మంది దుర్మరణం

త్రివేండం సమీపంలో దుస్సంఘటన

త్రివేంద్రం అక్టోబర్ 5— ఇక్కడకు దక్షిణంగా అరు మైళ్ళ దూరంలో గల ఎడకోడ్‌లో విషపూరితమైనదని అనుమానించిన తినుబండారం తిన్న కారణంగా ఒక వృద్ధుడు, ఒక స్త్రీ అరుగురు పిల్లలు, మొత్తం ఎనిమిది మంది మృతిచెందారు.

వీరిలో ఏడుగురు ఒకే కుటుంబానికి చెందినవారు మరొక 18 నెలల పొరుగు వారి కుర్రవాడు కూడా వున్నాడు. ఎల్లుండి స్కూల్ నుంచి వచ్చిన పిమ్మట తిన్న సాయంత్రం ఇంగా కాయలు ఉల్లిపాయలు, కోడిమాంసం కూర తిన్నతర్వాత వీరికి వాంతులు ప్రారంభమైనవట

విషమయమైన ఆహారం తుంటిందిన అర్గురు అక్టోబరు అయిదవ తేదీ జనాధిక్ ఆస్పత్రిలో చేరవలసినవారని రాజకోట్ వార్త

ప్రపంచ ప్రఖ్యాతి చెందిన A. E. G. (WEST GERMANY) వారి సహాయముతో N. G. E. F. BANGALORE వారిచే తయారుచేయబడిన

ఎలక్ట్రిక్ మోటార్లకు

అన్నిచోట్లా స్టాకిస్టులు కావలెను. వెంటనే సంప్రదించండి.

: డిస్ట్రిబ్యూటర్లు :

రావ సన్సు

ఆంధ్రరత్న రోడ్, విజయవాడ - 3

ఫోన్ 4114

నేడే మ్యాట్నీతో విడుదల

విజయవాడ —శ్రీ లక్ష్మీటాకీస్

గుంటూరు —శ్రీశ్రీనివాస్

భీమవరం —వెలకం టాకీస్

కాందిశీకుల పునరావాసం

ప్రభుత్వం తగుచర్యలు గైకొంటున్నట్టు కేంద్ర మంత్రి శ్రీ హాథీ వివరణ

రాయపూర్, అక్టోబర్ 5— తూర్పు పాకిస్తాన్ నుంచి వచ్చిన కాందిశీకులు తాము సంతోషంగా వున్నట్టు అభిప్రాయం ఎదవ్రదని వారికి సాంఘికంగాను, ఆర్థికంగాను పునరావాసం కల్పించడానికి భారత ప్రభుత్వం సమగ్ర వంతమైన చర్యలు గైకొంటున్నదని కేంద్ర కార్మిక పునరావాసశాఖల మంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ నిన్న సాయంత్రం మధ్య ప్రదేశ్ సద్ధ కాందిశీకుల సమావేశంలో ప్రసంగిస్తూ వివరించారు

ఈ సందర్భంగా మధ్య ప్రదేశ్ సాంఘిక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ సుధా దరణ్ తివారీ మాట్లాడుతూ తూర్పు పాకిస్తాన్ నుంచి వచ్చిన కాందిశీకులు భారత ప్రజలతో కలిసి మెలిసి వ్యవహరించాలని కోరారు

మధ్యప్రదేశ్‌లో వున్న కాందిశీకుల శిబిరాలకి ముఖ్యమంత్రిసహాయనిధి నుంచి 500రూపాయలు విరాళంగా ఇస్తున్నట్టు శ్రీ తివారి ప్రకటించారు

తాడేపల్లిగూడెంలో బెల్లంధర పెరుగుదల

తాడేపల్లిగూడెం, అక్టోబర్ 5—

ఇతర రాష్ట్రాలకు విపరీతంగా బెల్లాన్ని ఎగుమతి చేస్తున్నందున ఈ ప్రాంతంలో బెల్లంధర విపరీతంగా పెరిగిపోయింది. 33 కిలోల బెల్ల బుట్ట ధర 90 రూపాయలుగా వున్నది చిల్లరకొట్లలో తాడేపల్లిగూడెంలో కిలో బెల్లంధర నాలుగురూపాయలు.

త్వరలో!



ఆంధ్రప్రజల హృదయాలపై ఆనందాలు వెదజల్లుతూ విజయధ్వంకా మ్రోగిస్తోంది!

చిలిపితొరజయలలిత... అందాలభారతి

హీరోయం.జి.ఆర్... విలన్ నంబియార్

కడుపుబ్బనవ్వించే నగేష్ & యం.ఆర్.రాధా నటించినచిత్రం!

Printed and Published by [illegible] N. Prasad at Andhra Printers, Ltd. Vijayawada-4
Editor : Narla VenkateswaraRao